RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు


తెలంగాణ జాతీయ దినపత్రిక


సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 181 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

మంగళవారం
1, నవంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,






నేటినుంచి
డిజిటల్ రూపీ: ఆర్‌బిఐ
5లో



కార్తీకమాసం
తొలి సోమవారం
2లో




## 13మంది తెలంగాణ పోలీసులకు మెడల్స్

హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించిన యూనియన్ హోం మినిస్టర్స్ స్పెషల్ ఆపరేషన్ మెడల్స్‌కు 13 మంది తెలంగాణ పోలీసులు ఎంపికయ్యారు. ఈ మెడల్స్‌ను 2022 సంవత్సరానికి గానూ మిగతా... 2లో

## పెరుగుతున్న చలి

- శీతల గాలులతో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా చలి పెరుగుతోంది. ప్రధధానంగా ఏజెన్సీ ఏరియాల్లో చలి తీవ్రత రాత్రిళ్లు బాగా పెరిగింది. దీనికితోడు ఇటీవలి వర్షాలతో ప్రజలు ఇంకా కోలుకోలేనే లేదు. వారికి చలి కష్టాలు తీవ్రం మిగతా... 2లో






# ఉసురు తీసిన వంతెన

- గుజరాత్‌లో కూలిన కేబుల్ బ్రిడ్జీ
- బ్రిడ్జి కూలిన ఘటనలో 141 చేరిన మృతుల సంఖ్య
- తల్లిదండ్రులను కోల్పోయి బతికిన బాలుడు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

అహ్మదాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): గుజరాత్‌లో కేబుల్ బ్రిడ్జీ కూలిన ఘటనలో మృతుల సంఖ్య 141కి చేరింది. మరో 19 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌కు 200 కి.మీ దూరంలో ఉన్న బ్రిటీష్‌కాలం నాటి ఈ బ్రిడ్జీకి మరమ్మత్తులు చేపట్టిన గుజరాత్ ప్రభుత్వం ఈనెల అక్టోబర్ 26న గుజరాతీ న్యూఇయర్ సందర్భంగా తిరిగి ప్రారంభించింది. అయితే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండానే బ్రిడ్జీని ప్రారంభించినట్లు సమాచారం. ఛాత్ పూజ కోసం సుమారు 500 మంది ఆదివారం సాయంత్రం కేబుల్ బ్రిడ్జీపైకి చేరుకున్నారు. దీంతో ఒక్కసారిగా బ్రిడ్జీ కూలిపోవడంతో వందలాది మంది మచ్చునదిలో పడిపోయారు. మోర్బీ వంతెన కూలిన ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వంతెనపై జనం రెట్టింపు సామర్థ్యంతో మిగతా... 2లో



## ఎంపి కుటుంబంలో విషాదం

- కేబుల్ బ్రిడ్జి ప్రమాదంలో 12మంది మృతి

అహ్మదాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): గుజరాత్‌లోని మోర్బీలో కేబుల్ బ్రిడ్జి కూలిన ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఇప్పటికే 141మందికి పైగా చనిపోయినట్లు సమాచారం. మరెంతోమంది గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఓ బీజేపీ ఎంపీ కుటుంబానికి విషాదాన్ని మిగిల్చింది. రాజ్‌కోట్ బీజేపీ ఎంపీ మోహన్‌బాయ్ కళ్యాణ్ జీ కుందారియా సోదరి కుటుంబసభ్యులుఏకంగా 12 మందిని కోల్పోవడం తీరని విషాదాన్ని నింపింది. మిగతా... 2లో

## కేబుల్ బ్రిడ్జి ఘటనపై విచారణ జరిపించాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ,అక్టోబర్31(ప్రజామంటలు): గుజరాత్‌లోని మచ్చు నదిపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి కుప్పకూలిన మిగతా... 2లో

## నేడు మోడీ పరామర్శ

- నేడు వంతెన కూలిన ప్రదేశానికి ప్రధాని మోడీ
- బాధిత కుటుంబాలకు మోడీ పరామర్శ
- పర్యటనపై గుజరాత్ సిఎంవో వెల్లడి



అహ్మదాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): గుజరాత్‌లో తీగల వంతెన కూలి 141 మిగతా... 2లో

## తుది ఘట్టానికి ప్రచార పర్వం

- పెద్ద ఎత్తున ప్రలోభాల పర్వం మొదలు
- చివరి రెండు రోజులే కీలకం అంటున్న నేతలు
- ఎవరికి వారు గెలుపు ధీమాతో ముందుకు
- సిటీలో ఉంటున్న ఓటర్లను రప్పించే పనిలో నేతలు




నల్లగొండ,అక్టోబర్31 (ప్రజా మంటలు): మునుగోడు ఉప ఎన్నికల పర్వం తుది ఘట్టానికి చేరుకుంది. నవంబర్ 1న సాయంత్రం ప్రచారపర్వానికి తెరపడనున్నది. గత కొంత కాలంగా కొనసాగుతున్న ఓటర్లను ప్రలోభ పెట్టే కార్యక్రమం చివరి రెండు రోజులు మరింత జోరుగా సాగే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదిలా వుంటే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సమీకరణాలు, వలసలు, బేరసారాలు, నజరానాలు, ప్యాకేజీలు, కులాల వారీగా హామీలు..ఇలా తోచిన ప్రతీ మార్గాన్ని మూడు ప్రధాన పార్టీలు ఆశ్రయిస్తున్నాయి. ఎవరికి వారు తమ ఓటు బ్యాంకును కాపాడుకుంటూనే ప్రత్యర్థి ఓటుబ్యాంకును తమవైపు మళ్ళించుకునేందుకు యత్నిస్తు న్నాయి. ఈక్రమంలోనే ఓటర్లకు అనేక తాయిలాలిస్తున్నాయి. ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. చోటామోటా నాయకులకు లాక్కునేందుకు యధాశక్తి డబ్బులిస్తున్నాయి. సోషల్ మీడియా వేదికలపై బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. వ్యంగ్య, విమర్శనాత్మక వీడియో క్లిప్పింగులు హోరెత్తుతున్నాయి. ఇంతా చేస్తున్నా.. పార్టీల్లో చేరుతున్న నాయకులను పూర్తి నమ్మేందుకు ప్రధాన పార్టీలు జంకుతున్నాయి. అదేసమయంలో గుంభనంగా వుంటున్న ఓటర్ల మనోగతం అర్థం కాక.. బుర్ర బద్దలు కొట్టుకుంటున్నాయి. నియోజకవర్గం ప్రజలు ఈ ఉప ఎన్నికతో మిగతా... 5లో




## మునుగోడు ఎన్నిక ఏర్పాట్లు పూర్తి

- 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ : వికాస్ రాజ్

హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): మునుగోడు ఉపఎన్నిక పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు మిగతా... 5లో

## రేపటి భవిష్యత్ కోసం కదలిరండి

- రాహుల్ జోడో యాత్రలో పాల్గొనండి
- రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు): రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'కు రాష్ట్ర ప్రజలం దరూ మద్దతు తెలుపుతూ యాత్రలో పాల్గొనాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గత జ్ఞాపకాలను స్మరించుకుంటూ రేపటి భవిష్యత్ కోసం రాహుల్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాజకీయాలకు అతీతంగా రాహుల్ పాదయాత్రలో కనీసం ఒక్క కిలోమీటరైనా కలిసి నడవాలని, దేశ ఐక్యత ప్రాధాన్యతను చాటాలని కోరారు. 'స్వరాష్ట్ర ఆవిర్భావం తర్వాత మన అస్థిత్వానికి, ఆర్థిక స్థిరత్వానికి కారణం హైదరాబాద్. అలాంటి హైదరాబాద్ ను మనకు వరంగా ఇచ్చింది కాంగ్రెస్. ఈ రాష్టాన్నే కాదు.. ఇంతటి ఆర్థిక పరిపుష్టి నగరాన్ని మనకందించిన కాంగ్రెస్ నవ నాయకుడు రాహుల్ గాంధీ మన ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా గత జ్ఞాపకాలను స్మరిస్తూ... రేపటి భవిష్యత్ కోసం ఆయనకు మద్దతుగా నిలుద్దాం. రాహుల్ గాంధీ అడుగుతో అడుగు కలుపుదాం. రాజకీయాలకు అతీతంగా ఆయనతో జత కడదాం. కనీసం ఒక్క కిలోమీటరైనా మిగతా... 2లో

## చేనేతపై 5 శాతం జిఎస్టీ ఎత్తేయాలి

- గతంలో ఎప్పుడూ ఇంతగా పన్ను విధించలేదు
- ప్రధాని మోదీకి మంత్రి తలసాని పోస్ట్‌కార్డు
- చేనేతపై త్వరగా నిర్ణయం తీసుకోవాలన్న రమణ

హైదరాబాద్,అక్టోబర్31: చేనేతపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీని వెంటనే ఉపసంహరించుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఈ రంగంపై గతంలో ఎప్పుడు ఎలాంటి పన్ను విధించలేదన్నారు. ఈమేరకు చేనేత వస్త్రాలు, ముడి సరుకులపై జీఎస్టీని ఎత్తి వేయాలని ప్రధాని మోదీకి మంత్రి తలసాని పోస్ట్‌కార్డు పంపారు. హైదరాబాద్‌లో మంత్రి తలసానిని



కలిసిన చేనేత సంఘం ప్రతినిధులు.. జీఎస్టీ విధించడంతో కలిగే ఇబ్బందులను వివరించారు. మిగతా... 5లో




## బ్రిడ్జి కూలిన ఘటన కలచివేసింది

- గుండెలో విషాదం నిండి ఉన్నా విధుల్లో పాల్గొనక తప్పడం లేదు
- కేవాడియా ఏక్తా దివస్‌లో ప్రధాని మోడీ
- ఘనంగా ఏక్తా దివస్ నిర్వహణ
- పటేల్‌కు నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

5లో

## ప్రజానాడి




## ప్రజాధనాన్ని లూటీ చేసే పార్టీలతో పొత్తు ఉండదు

- రాష్ట్రంలో టిఆర్ఎస్‌తో పొత్తు లేదు
- రాష్ట్ర నాయకత్వం నిర్ణయం మేరకే ముందుకు పోతాం
- బిజెపిపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత ఉంది
- గుజరాత్‌లో కాంగ్రెస్ గెలిచి తీరుతుంది
- మీడియా సమావేశంలో రాహుల్ వెల్లడి



రంగారెడ్డి,అక్టోబర్31(ప్రజామంటలు): ఆర్ఎస్ పార్టీతో ఎలాంటి అవగాహన కానీ.. పొత్తు గానీ పెట్టుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. ఈ విషయంలో రాష్ట్ర నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం.. వారి సూచించిన విధంగానే ముందుకు వెళ్తామంటూ తేల్చిచెప్పారు. బీజేపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని.. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి తీరుతుందని పేర్కొన్నారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో పోరాటంపై పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకుంటారని మిగతా... 2లో



## వర్షాకాల సమావేశాల్లో దేశద్రోహచట్టంపై నిర్ణయం

అప్పటి వరకు విచారణ వాయిదా వేయండి

సుప్రీం కోర్టుకు తెలిపిన కేంద్రం

న్యూఢిల్లీ,అక్టోబర్31(ప్రజామంటలు): రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఐపీసీలోని సెక్షన్ 124 (ఎ) కింద దేశద్రోహం చట్టంలో మార్పులు తేవాలని అనుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు కేంద్రం సోమవారం తెలియజేసింది. దేశద్రోహం చట్టం రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ మిగతా... 2లో




## మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ముమ్మాటికీ ఖాయం

- సిఎం కెసిఆర్ సభతో బిజెపిలో వణుకు మొదలు
- బిజెపి అంటే కూలే బ్రిడ్జిలు..ప్రజల ప్రాణాలు నీళ్లపాలు
- అబద్దాలు చెప్పడంలో బండి,కిషన్ రెడ్డి దిట్టలు
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి హరీష్ రావు

5లో

## 13మంది తెలంగాణ
# పోలీసులకు మెడల్స్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర హోం శాఖ సోమవారం ప్రకటించింది. అవార్డులకు ఎంపికైంది వారిలో అనిల్ కుమార్ – అడిషనల్ డీజీపీ తెంగాణ, క్రైతా రవీందర్ రెడ్డి – డీఎస్పీమొగుళ్ల వెంకటేశ్వర్ గౌడ్ – ఇన్ స్పెక్టర్, కుడపు శ్రీనివాసులు – సబ్ ఇన్ స్పెక్టర్,మహ్మద్ అక్తర్ పాషా –సబ్ ఇన్ స్పెక్టర్,పాండే జితేందర్ ప్రసాద్ – సబ్ ఇన్ స్పెక్టర్,సయ్యాద్ అబ్దుల్ కరీం – సబ్ ఇన్ స్పెక్టర్ నుగొమ్ముల రాజవర్ధన్ రెడ్డి – హెడ్ కానిస్టేబుల్,మహ్మద్ తాజ్ పాషా – హెడ్ కానిస్టేబుల్, మహ్మద్ ఫరీదుద్దీన్ – కానిస్టేబుల్, బచ్చుల లక్ష్మీనారాయణ – కానిస్టేబుల్,కొడ్గల్ కిరణ్ కుమార్ – కానిస్టేబుల్సయ్యాద్ జియా ఉల్ హక్ – కానిస్టేబుల్ ఉన్నారు.

# పెరుగుతున్న చలి

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయి. చలి పులి దూసుకొస్తోంది. సహజంగా ఏటా నవంబరు మధ్య నుంచి కనిపించే చలి తీవ్రత.. ఈ ఏడాది ఇప్పుడే అనుభవంలోకి వస్తోంది. వాస్తవానికి పది రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఈశాన్య, పశ్చిమం నుంచి గాలుల వల్లే రాత్రి ఉష్ణోగ్రతలు బాగా పడిపోతున్నాయి. ఇది శీతాకాల ప్రారంభంగా చెప్పలేమని భారత వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈశాన్య, పశ్చిమ దిశల నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటున్నాయి. ఆ గాలుల ప్రభావం తగ్గితే పరిస్థితి మళ్లీ సాధారణానికి వస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో దీపావళికి ముందే కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. అక్టోబరులో గత 54 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ స్థాయిలో నమోదయ్యాయి. ఈ నెల మూడో వారం వరకు హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణంగానే ఉన్నాయి. అనంతరం ఒక్కసారిగా పడిపోసాగాయి. 22న 19.3 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగా.. మరుసటి రోజుకు 16.3కు తగ్గింది. ఆ వెంటనే దీపావళి నాడు 14.9గా నమోదైంది. 25వ తేదీన స్వల్పంగా పెరిగి 15.4కు చేరింది. 26న మళ్లీ 15.1 డిగ్రీలు పడిపోయింది. ఆదివారం ఉదయం మళ్లీ 15.4 డిగ్రీల మేర నమోదైంది. హైదరాబాద్‌లో 15 డిగ్రీలకు అటుఇటుగా ఉంటున్న కనిష్ఠ ఉష్ణోగ్రత జిల్లాల్లో మరింత తక్కువగా నమోదవుతోంది. ఆదివారం వికారాబాద్ జిల్లా బంట్వారంలో 10.8 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా తాళ్లపల్లిలో 12.2 డిగ్రీలకు తగ్గడం గమనార్హం. ఇక ఏటా అత్యల్ప ఉష్ణోగ్రతలకు పేరుగాంచిన ఆదిలాబాద్ జిల్లాలో 13.3 డిగ్రీలు ఉంటోంది. కామారెడ్డి జిల్లాలో 15.2 డిగ్రీలుంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి 7 గంటలకే చలి మంటలు కాచుకుంటున్నారు. ఉదయం 8 గంటల వరకు ప్రజలు బయటకు రావడం లేదు. ఆసిఫాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 13 డిగ్రీలు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 15 డిగ్రీలుంది. రాత్రి ఉష్ణోగ్రతలు ఎన్నడూ లేనంతగా పడిపోతుంటే.. పగటివేళ భానుడు మాత్రం 30డిగ్రీలకు తగ్గేదేలే అంటున్నాడు. ఆసిఫాబాద్, ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ మరికొన్ని జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత 30పైనే ఉంటోంది. సాయంత్రం 6 తర్వాత వాతావరణం పూర్తిగా మారిపోతోంది.

# రాయికల్‌లో యువతి ఆత్మహత్య

**రాయికల్ అక్టోబర్ 31 (ప్రజా మంటలు):** ప్రేమించి పెళ్లిచేసుకొని తనని పట్టించుకోవటంలేదని మనస్తాపానికి గురిచెంది జాను (21) అనే యువతి ఉరివేసుకొని అత్మహత్య చేసుకొంది. రాయికల్ మం. కుమ్మరిపెల్లి కి చెందిన వినయ్, పైడిమడుగు గ్రామం కి చెందిన జాను లు ఇద్దరూ ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు, కొన్ని రోజుల క్రితం వినయ్ మొహం చాటేసి గల్ఫ్ కి వెళ్లడని, మనస్థాపానికి గురైన యువతి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలుస్తుంది.



## జిల్లా కేంద్రంలో ఘనంగా
# ఇందిరా గాంధీ వర్ధంతి..

**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజా మంటలు):** భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ, భారతదేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు నడిపిస్తూ భారత రాజకీయాలను శాసించిన భారత దేశపు మహిళ ఇందిరాగాంధీ అని మున్సిపల్ మాజీ ఛైర్మన్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం అన్నారు. ల్లా కేంద్రంలోని



ఇందిరా భవన్ లో ఇందిర గాంధీ చిత్రపటానికి జగిత్యాల పాత బస్టాండ్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ సత్వర అభివద్ధి కోసం బ్యాంకులను జాతీయకరణ చేశారని, నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచారన్నారు. నిరుపేదలకు ఊరూరా ఇందిరమ్మ గఅహాలు నిర్మించారని ఇందిరాగాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. ఇందిరా గాంధీ జాతీయ సమగ్రతను కాపాడేందుకు తన చివరి రక్తం బట్టు వరకు కఅషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్తమోహన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపెల్లి దుర్గయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు నేహాల్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ తదితరులు పాల్గన్నారు.

# కార్తీకమాసం తొలి సోమవారం

## శైవాలయాల్లో పెరిగిన భక్తుల రద్దీ

### నదీతీర ప్రాంతాల్లో పుణ్యస్నానాలు ఆచరణ

**విజయవాడ/హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు):** కార్తీక మాసం తొలి సోమవారం కావటంతో శివాల యాలకు భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో ఉన్నారు. పుణ్యనదీ స్నానాలు ఆచరించారు. నదీతీర ప్రాంత ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. అలాగే శైవా లయాల్లో ప్రత్యేక పూజలు, అర్ధనలు సాగాయి. పంచా రామాల్లో వేకువ జామునుంచే శివార్చనలు చేపట్టారు. కీసరగుట్టకు భక్తుల తాకిడి పెరిగింది. వేములవాడ, ధర్మపురి, బాసర, కాళహస్తి, శ్రీశైలం పంచారామాలు, బెజవాడ కనకదుర్గమ్మ ఆలయాల్లో రద్దీ కనిపించింది. తెల్లవారుజాము నుంచే అభిషేకాలు చేస్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయంలో భక్తులు హోమగుండాలు కాల్చుతున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ అధికారులు అన్ని



ఏర్పాట్లు చేశారు. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆలయాలు మారుమోగు తున్నాయి. ఆలయ అర్చకులు శివునికి ప్రత్యేకమైన రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలను నిర్వహిస్తున్నారు. పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు పెద్దఎత్తున కార్తిక దీపాలు వెలిగిస్తున్నారు. ప్రముఖ శైవక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ఆవరణలో దీపాలు వెలించారు. స్వామివారి దర్శనం కోసం భారీసంఖ్యలో క్యూలైన్లలో వేచిఉన్నారు. ఇక భద్రాచలం వద్ద గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. కార్తిక దీపాలను నదిలో వదులుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శైవక్షేత్రాలు భక్తులతో నిండిపోయాయి. కార్తిక దీపాలు వెలిగించిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

# నేడు మోడీ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

మంది జల సమాధి అయిన ప్రాంతాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంగళవారం పరిశీలించనున్నారు. మంగళవారం మధ్యాహ్నం మోర్బీ వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించనున్నారు. ఈ మేరకు గుజరాత్ ముఖ్యమంత్రి కార్యాలయం వివరాలు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం మోడీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కేవడియాలోని ఐక్యతా విగ్రహాన్ని సందర్శించారు. ఆయనకు నివాళులర్పించారు. అయితే అక్కడ పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయగా మోర్బీ ఘటన కారణంగా వాటిని రద్దు చేశారు. తాను కేవడియాలో ఉన్నా మనసంతా మోర్బీ బాధితుల గురించే ఆలోచిస్తోందని ప్రధాని మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఓ వైపు గుండెల నిండా భరించలేని బాధ ఉన్నా తప్పక విధులు నిర్వహించాల్సి వస్తోందని భావోద్వేగానికి గురయ్యారు. మోర్బీలో జరిగిన తీగల వంతెన ప్రమాదంలో 141 మంది ప్రాణాలు కోల్పోయారు. మోర్బీలోని మచ్చు నదిపై ఉన్న బ్రిటిష్ కాలం నాటి తీగల వంతెన ఆదివారం కుప్ప కూలింది. మరికొంత మంది గల్లంతయ్యారు. వారి కోసం ఘటనాస్థలంలో సహాయకచర్యలు కొనసాగు తున్నాయి. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు తెలుస్తున్నాయి. కాంట్రాక్ట్ కంపెనీ అయిన ఒరెవా కంపెనీ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. కేబుల్ బ్రిడ్జిపై వెళ్లడానికి కేవలం 125 మందికి మాత్రమే అనుమతి ఉన్నా కెపాసిటికీ మించి సందర్శకులను పంపించారని, డబ్బు ఆశతో ఏకంగా 500 మందిని అనుమతించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని విచారణలో తేలింది. ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాంట్రాక్టర్‌తో పాటు వంతెన దగ్గర ఉన్న సెక్యూరిటీ సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ ప్రమాదంపై గుజరాత్ ప్రభుత్వం ఇప్పటికే ఐదుగురు సభ్యులతో సిట్‌ను ఏర్పాటు చేసింది.

గుజరాత్ ముఖ్యంత్రి భూపేంద్రపటేల్ మోర్బిలో స్వయంగా సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. మరమ్మతుల కోసం 6 నెలలుగా ఈ కేబుల్ బ్రిడ్జ్‌ని మూసివేశారు. రూ. 2 కోట్లతో వంతెన మరమ్మతులు చేసిన తరువాత ఈ నెల 25 న తిరిగి వంతెనను ప్రారంభించారు. ఈ వంతెన సామర్థ్యం 100 మంది..అయితే ఆదివారం సెలవు కావడంతో పర్యాటకులు పెరిగాయి. 400 మందికి పైగా వంతెన ఎక్కడంతో ఒక్కసారిగా బ్రిడ్జి కూలిపోయింది.

# కేబుల్ బ్రిడ్జి ఘటనపై విచారణ జరిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విచారం వ్యక్తం చేశారు. ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. "మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి. ఐదు రోజుల క్రితమే సందర్శనకోసం ఈ బ్రిడ్జిని తెరిచారు. అంతలోనే అంతమందిని అక్కడికి ఎవరు అనుమతించారు. బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలి. ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నేతలు అక్కడికి చేరుకున్నారు. గెహ్లాత్ కూడా అక్కడే ఉన్నారు. వీలైనంత సాయం చేసేందుకు ప్రయత్నిస్తాం. ఈ ఘటనపై ఎలాంటి రాజకీయం చేయదల్చుకోలేదు. ఎవరినీ నిందిచము. విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయి. అప్పుడే దీనిపై స్పందిస్తాం" అని మల్లికార్జున ఖర్గే తెలిపారు. గుజరాత్‌లోని మోర్బీ ప్రాంతంలోని మచ్చు నదిపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ఆదివారం సాయంత్రం కుప్ప కూలిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సుమారు 141 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 177 మందిని రక్షించారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) కింద రూ.2 లక్షలు, గాయ పడిన వారికి రూ.50 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారి కుటుంబాలకు రూ.4 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల సాయం ప్రకటించింది. ఇటీవలే మరమ్మతులు ఈ బ్రిడ్జికి పూర్తి చేసి, గుజరాత్ నూతన సంవత్సరాది సందర్భంగా ఈ నెల 26న పునఃప్రారంభించారు.1879 ఫిబ్రవరి 20న నాటి బాంబే గవర్నర్ రిచర్డ్ టెంపుల్.. ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. దర్బార్‌గఢ్–నాజర్‌బాగ్ మధ్య నిర్మించిన ఈ బ్రిడ్జికి దాదాపు 140 ఏండ్ల చరిత్ర ఉంది. దీని పొడవు 765 అడుగులు ఉంటుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని ఇంగ్లండ్ నుంచి తెప్పించి మరీ పూర్తి చేశారు.

# ఉసురు తీసిన వంతెన

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నందున అది కూలిపోయిందని చెబుతున్నారు. ఆదివారం సాయంత్రం వంతెనపై 400 నుంచి 500 మంది పర్యాటకులు ఉండగా కేబుల్ వంతెన కూలిపోయింది. దీంతో దాదాపుగా 100 మందికి పైగా మరణించారు. కానీ. అద్భుతంగా ఓ నాలుగేళ్ల బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటనలో



బాలుడి తల్లిదండ్రులు మృతి చెందడం విచారకరం. ఉమా టౌన్‌షిప్ నివాసితులు తెలిపిన వివరాల ప్రకారం, వారి పొరుగువారు హార్దిక్ ఫల్దు, అతని భార్య మిరల్‌బెన్, నాలుగేళ్ల కుమారుడు జియాన్ష్, హార్దిక్ బంధువు హర్ష్ జలవాడియా మరియు అతని భార్య కేబుల్ వంతెనను సందర్శించడానికి వెళ్లారు.ఈ ప్రమాదంలో హార్దిక్, అతని భార్య మిరాల్ చనిపోయారు. కానీ, జియాన్ష్ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. జియాన్ష్‌కి అతని మామ హర్ష్ కూడా ఉన్నాడు. గాయపడిన మామ హర్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ప్రమాదంలో హర్ష భార్య కూడా మృతి చెందింది. హార్దిక్ హలవాడ పట్టణానికి చెందినవాడని, సోమవారం పట్టణంలో బంద్ పాటిస్తున్న దృష్ట్యా మృతుల కుటుంబ సభ్యుల మృతదేహాన్ని హలవాడకు తరలించి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఉమా పట్టణ వాసి తెలిపారు. వంతెన కూలిపోవడంతో నదిలో పడిన వారిని రక్షించేందుకు అధికారులు స్థానిక ప్రజల సహకారంతో ప్రయత్నించారు. తర్వాత ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఇతర సహాయక బృందాలను హుటాహుటిన ఘటన స్థలానికి రప్పించి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. 200 మందికిపైగా రక్షించారు. మరణించే వారి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. జరిగిన ఘటనపై సీఎం భూపేంద్ర పటేల్ ట్వీట్ చేస్తూ, మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, అలాగే గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రధాని మోడీ ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని గాంధీనగర్‌కు చేరుకుంటున్నట్లు సీఎం పటేల్ తెలిపారు. ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలకు మార్గనిర్దేశర చేయాలని రాష్ట్ర హోంమంత్రిని కోరారు. కాగా, ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల బంధువులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించగా, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడ్డ వారికి రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.ఘటనపై ప్రధాని మోడీ స్పందిస్తూ.. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి గుజరాత్ ప్రభుత్వం అవసరమైన సాయం అందిస్తుందని చెప్పారు. సర్దార్ వల్లభారు పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కెవాడియాలోని పటేల్ ఐక్యతా విగ్రహానికి నివాళులు అర్పించారు. ఒకవైపు బాధ ఉన్నప్పటికీ..మరో వైపు విధులు నిర్వహించాల్సిందేనంటూ చెప్పుకొచ్చారు. బ్రిడ్జీ సగం దూరం వెళ్లిన తాము వెనక్కు వచ్చామని అహ్మదాబాద్ నివాసి విజరు గోస్వామి మీడియాకి తెలిపారు. కొందరు యువకులు ఉద్దేశపూర్వకంగా బ్రిడ్జీని కదుపుతుండటంతో నడిచేందుకు కూడా ఇబ్బందిగా మారిందని.. దీంతో వెనక్కి తిరిగి వచ్చామని అన్నారు. అక్కడి సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని.. కొంతసేపటికే బ్రిడ్జీ కూలిపోయిందని అన్నారు. బ్రిడ్జీ కూలిపోవడంతో తాను ఓ తాడును పట్టుకోవడంతో నదిలోకి పడిపోలేదని .. దీంతో మెల్లగా పైకి పాకుతూ వచ్చానని మరో బాలుడు తెలిపారు. బ్రిడ్జీ సామర్థ్యానికి మించి ఎక్కువ మందిని అనుమతించడంతో ఈ ప్రమాదం జరిగిందని మరో వ్యక్తి తెలిపారు.

# ఎంపి కుటుంబంలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

నిన్న జరిగిన కేబుల్ బ్రిడ్జి ప్రమాదంలో తన కుటుంబంలోని 12 మందిని కోల్పోయినట్లు ఎంపీ కుందారియా తెలిపారు. వీరిలో చిన్నారులు కూడా ఉన్నారని, వారంతా తన సోదరి కుటుంబసభ్యులని స్పష్టం చేశారు. ఇక ఈ కేబుల్ బ్రిడ్జి ఘటన అనంతరం అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని ఎంపీ మోహన్‌బాయ్ కళ్యాణ్ జీ పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిలో ఎక్కువగా చిన్నారులు, మహిళలే ఉన్నారని చెప్పారు. ఇదిలా ఉండగా ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, ప్రధాని మోడీ సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# తూతూమంత్రంగా పౌరహక్కుల వేడుకలు

## దళిత నాయకుల నిరసన

**గొల్లపల్లి అక్టోబర్ 31 (ప్రజా మంటలు):** సమాజం మంచి అంటరానితనానికి కూకటి వేళ్ళతో వెలికించి వేయాలని, రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సామాన్యులకు తెలపడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పౌర హక్కుల



వేడుకలు అధికారుల నిర్లక్ష్యంతో నీరుగాతుంది పౌర హక్కుల వేడుకలను అధికారులు నిబద్ధతతో కాకుండా, తూతూ మంత్రంగా నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణ వెలుతున్నాయి ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమిష్టిగా సమన్వయంతో నిర్వహించవలసి ఉండగా కేవలం రెవెన్యూ శాఖ తరపున ఆర్ఐ స్థాయి అధికారి పాల్గనగా, మిగతా శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విశేషం. దీంతో ఈ సదస్సు పట్ల అధికారులే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల దళిత సంఘాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తీవ్ర అగ్రం వ్యక్తం చేస్తున్నారు మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల వేడుకలు అందుకు పక్క నిదర్శంగా నిలిచాయి గ్రామంలోని దళితవాడలో నిర్వహించిన పౌర హక్కుల వేడుకలు పంచాయతీ పోలీస్ శాఖ నుంచి అధికారులు గైరాజవడం పట్ల స్థానిక దళిత సంఘ నాయకులు యువకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు దళిత నాయకులు సూరమల సతీష్ ఆధ్వర్యంలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్ ఆర్ఐ రాణి సర్పంచ్ గంగారెడ్డి శ్యామ్ నాయకులు లక్ష్మయ్య రమేష్ గంగాధర్ రామస్తులు పాల్గన్నారు.

## వర్షాకాల సమావేశాల్లో
# దేశద్రోహచట్టంపై నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

జరుపుతోంది. వీటిలో కొన్ని పిటిషన్లపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులిచ్చింది. దీనిపై కేంద్రం తాజాగా వివరణ ఇవ్వడంతో తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి రెండో వారానికి భారత ప్రధాన న్యాయమూర్తి (అఏఎ) ఉదయ్ ఉమేష్ లలిత్ వాయిదా వేశారు. కాగా, గత మేలో సుప్రీంకోర్టు దీనిపై కేంద్రానికి ఆదేశాలిస్తూ, దేశద్రోహం చట్టంపై కేంద్రం సమీక్ష పూర్తయ్యేంతవరకూ తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. అప్పటివరకూ సెక్షన్ 124 ఎ కింద కేసులు నమోదు చేయవద్దని ఇటీవల పదవీ విరమణ చేసిన సీజేఐ ఎన్వీ రమణ సారథ్యంలోని జస్టిస్ సూర్యకాంత్, హిమా కోహ్లితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. జైలులో ఉన్న వారు బెయిలు కోసం కోర్టులకు వెళ్లవచ్చని తెలిపింది. ఇక ముందు కేసులు రిజిస్టర్ చేస్తే సంబంధింత పార్టీలు కోర్టును అశ్రయించవచ్చని, వాటిని కోర్టును సాధ్యమైనంత త్వరగా డిస్పో?జ్ చేయాలని పేర్కొంది. సెక్షన్ 124ఎ లోని నిబంధనలను పునఃపరిశీలించేందుకు కేంద్రానికి ధర్మాసనం అనుమతిస్తూ, రీ–ఎగ్జామినేషన్ పూర్తయ్యేంత వరకూ చట్టంలోని నిబంధనలను వర్తింపజేయడం సరికాదని స్పష్టం చేసింది.

# రేపటి భవిష్యత్ కోసం కదలిరండి

(మొదటి పేజీ తరువాయి)

కలిసి నడుద్దాం. దేశ ఐక్యత మా ప్రాధాన్యత అని చాటుదాం. దేశం కోసం ఒక్క రోజు.. ఒక్క గంట గడప దాటి రండి. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ వస్తారని ఆశిస్తూ..ఈ దేశం కోసం రాహుల్ తో కలిసి కదం తొక్కుతారని విశ్వసిస్తూ.. నవంబర్ 1న మధ్యాహ్నం 3గంటలకు చార్మినార్ వద్ద కలుసుకుందాం' అంటూ లేఖలో రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మరోవైపు.. లేఖలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనను రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుపట్టారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ దేశం కోసం అడుగు ముందుకు వేసి 'భారత్ జోడో యాత్ర' చేపట్టారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రశ్నిస్తూ ఆసేతు హిమాచలాన్ని ఏకం చేస్తూ రాహుల్ గాంధీ 'భారత్ జోడో' పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ 7న



కన్యాకుమారిలో వేసిన తొలి అడుగు.. రాష్ట్రాలు దాటుతూ అక్టోబర్ 23న తెలంగాణలోకి ప్రవేశించిందన్నారు.

## ప్రజాధనాన్ని లూటీ చేసే పార్టీలతో
# పొత్తు ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని.. గెలిచి తీరుతామని రాహుల్ చెప్పారు. 'భారత్ జోడో యాత్ర'లో భాగంగా రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. టీఆర్ఎస్‌తో పొత్తు ఉండొద్దన్నది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయమని.. దానిని సంపూర్ణంగా స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రంలో బీజేపీ, తెలంగాణలో టీఆర్ఎస్ కొద్దిమంది వ్యాపారవేత్తలకే లాభం చేస్తున్నాయంటూ మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు విభజన శక్తులు, సంఘటిత శక్తులకు మధ్య జరిగే పోరాటంగా ఉండబోతున్నాయంటూ పేర్కొన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రజాధనాన్ని దోచుకుంటున్నాయని.. ఉప ఎన్నికకు రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. ఆ రెండు పార్టీలకు అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది..అంటూ ప్రశ్నించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశంలో విభజన రాజకీయాలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రాజ్యాంగ వ్యవస్థ లను కేంద్రం నాశనం చేస్తోందని.. రాహుల్‌గాంధీ విమర్శించారు. బీజేపీ సిద్ధాంతాలను తప్పు పట్టిన రాహుల్.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఇది పూర్తి విరుద్ధమంటూ విమర్శించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుంటూ.. భారత్ జోడో యాత్రతో ప్రజల్లో చైతన్యం నింపుతాం అంటూ రాహుల్ పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ఒకే విధానాన్ని అవలంబిస్తున్నాయని.. సంపదను కొద్ది మంది వ్యాపారుల చేతుల్లో పెడుతున్నారంటూ రాహుల్ పేర్కొన్నారు. అవినీతిమయమైన, ప్రజాధనాన్ని లూటీ చేసే పార్టీలతో పొత్తు ఉండదని స్పష్టంచేశారు. రాజకీయంగా కొందరు నాయకులు ఎవరికి వారు తామది పెద్ద పార్టీగా ఊహించుకోవచ్చు. టీఆర్ఎస్ కూడా తమకు తాము నేషనల్ పార్టీ, గ్లోబల్ పార్టీ అని ఊహించుకోవడంలో తప్పులేదంటూ రాహుల్ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు.

నితీష్‌కుమార్ ఖాతో మాట్లాడాలనుకుంటే అది ఆయన ఇష్టమంటూ రాహుల్ పేర్కొన్నారు. అవినీతి, వైఖరి, విధానాలకు మేం వ్యతిరేకం.. ఖా తెలంగాణ ప్రజలను లూటీచేస్తోంది.. భూములు లాగేసుకుంటోందంటూ రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ మీడియా సమావేశానికి ముందు.. గుజరాత్‌లో ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు రాహుల్ గాంధీ. 2 నిమిషాలపాటు మౌనం పాటించారు.

# జాతీయ సమైక్యత ర్యాలీ

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

**గొల్లపల్లి ఆక్టోబర్ 31 (ప్రజామంటలు):** స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం రోజున పటేల్




ఆశయ సాధనకై ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నల్లగుట్ట చౌరస్తా మీదుగా వివేకానంద విగ్రహం వరకు కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య మాట్లాడుతూ దేశ సమగ్రతకు , ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే నాటికి దేశంలో అనేకమైన సంస్థానాలు కొలువుదీరి ఉన్నాయని, వాటన్నింటినీ సంప్రదింపుల ద్వారా భారత దేశంలో విలీనం చేయడానికి పటేల్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రేమిడి మల్లారెడ్డి, కళాశాల లెక్చరర్లు వెంకట కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, రాంప్రసాద్, తిరుపతి, బాలరాజు, రాజకుమార్, నాగలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నుండి ముచ్చింతల వరకు భారత్ జోడోయాత్ర

**మెట్ పల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** భారత్ జోడోయాత్ర షాద్ నగర్ నుండి



ముచ్చింతల వరకు కొనసాగింది రాహుల్ గాంధీతో పిసిసి బిల్ గేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మామిడి రాజశేఖర్ రెడ్డి, బైండ్ల శ్రీకాంత్, ఎండి అన్వర్, అనుపట్ల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కమిషనర్ కు సన్మానం

**మెట్ పల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మెట్ పల్లీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా బదిలీపై పై వెళుతున్న మున్సిపల్ కమిషనర్. హుజురాబాదు కు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతు పట్టణంలో మున్సిపల్ కమిషనర్ గా సమ్మయ్య పారిశుద్ధ్య పనులలో పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చి మంచి పరిపాలనను అందించారని కొనియాడారు.

# లష్కర్ సింగారం ఆరోగ్య కేంద్రంలో కమ్యూనికబుల్ డిసీజ్ మెడికల్ కిట్ల పంపిణీ

**హన్మకొండ అక్టోబర్ 31 ( ప్రజామంటలు):** జిల్లాలోని లష్కర్ సింగారం పీహెచ్ సి లో ఈరోజుఎన్‌విడి కిట్స్ పంపిణీ మెడికల్ ఆఫీసర్ డా. రవళి కార్యక్రమం



నిర్వహించారు. ఈ కిట్స్ ను కార్పొరేటర్లు సిరంగి సునీల్ కుమార్, ఎన్ సోధా కిరణ్ రక్తపోటు, మధుమేహ రోగులకు అందజేశారు. డా. రవళి మాట్లాడుతూ%ూ%. నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ మెడికల్ కిట్ లో మెడిసిన్స్ అన్నింటిని ఒకే పౌచ్ లో భద్రపర్చుకోవచ్చని తెలిపారు. శ్రీనివాస్, బాబు, ఏఎంఎం సుజాత, శ్రీలత, సబిత, ఆశ వర్కర్స్ స్వరూప, అరుణ పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ఆర్డిఓ, ఎమ్మార్వో లకు వినతిపత్రం

**మెట్ పల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండల ఆత్మకూరు గ్రామస్తులు గ్రామ సమస్యలపై ఆర్డిఓ, ఎమ్మార్వో, కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆత్మకూరు నుండి రంగారావుపేట రోడ్డును పునరుద్ధరించారని ఆత్మకూరు నుండి రంగారావుపేటకు పోయే రోడ్డు అనాదిగా పూర్వం నుండి పొలాల్లో తోటల్లో వెళ్లేందుకు గొర్రెల పశువులు మేపేందుకు ఉపయోగపడే ఇరు గ్రామాలు ప్రజలు వినియోగిం కట్టించి ఇవ్వడం జరిగింది. కొన్ని కొట్టుకపోయిన ప్రాంతాల్లో ఏపుగా ముళ్ళ పొదల్లో అసాంఘిక కార్యక్రమాలు అడ్డగా మారడంతో పట్టణ ప్రగతిలో పిచ్చి మొక్కలు తొలగించి చదును చేయడం జరిగిందని మరో మారు మొక్కలు పెరగడంతో ఇబ్బందిగా ఉందని 8.2. 2021 రోజున జిల్లా కలెక్టర్ కి స్థలంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా డిపిఓ స్థానిక ఎంపీ ఓ తో కలిసి స్థలం పరిశీలన చేశారు ,వరదల కొట్టుకపోయిన



చుకుంటున్నామని కాళీ బాటన ఇంట్లో బండ్ల రోడ్లు వర్షం పడితే తీవ్ర ఇబ్బంది అవుతుందని గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందని అప్పుడు నాలుగు కోట్ల 10 లక్షలతో అంచనా సర్వే చేయడం అధికారులకు ఆదేశించారని ప్రస్తుతానికి రెండు గ్రామాల సౌకర్యార్థం బీటీ రోడ్ నిర్మాణం పనులు ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగిందని, కానీ ప్రస్తుతం ఆత్మ నగర్ సర్పంచ్ తండ్రి రోడ్డును ఆక్రమించుకొని వ్యవసాయం చేస్తున్నానని ఆత్మకూరు గ్రామ ప్రజలు ఆక్రమించుకొని సరికాదు అడిగితే మాపై కేసులు పెడతానంటే బెదిరిస్తున్నారని కావున అధికారులు రోడ్డు కబ్జా చేసిన స్థలాన్ని పునరుద్ధరణ చేసి రెండు గ్రామాలకు న్యాయం జరగాలని జరిగేలా చూడాలని వినతిపత్రం అందించారు, అలాగే మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామస్తులము 1983లో వరదల్లో కొట్టుకపోగా కొందరికి ఇండ్లు పోవడం జరిగింది, అప్పటి ప్రభుత్వ పునరావసం కింద ప్లాట్లుగా ఆత్మ నగర్ గ్రామంలో ఇల్లు గ్రామస్తులు గ్రామపంచాయతీలో పునరావాసం కింద ప్లాట్లు కేటాయించిన ఎవరు అట్టి స్థలంలోకి రాలేదు. కానీ రైతుల అవసర నిమిత్తం గ్రామ ప్రజల నిర్ణయం మేరకు అట్టి స్థలంలో పిచ్చిముక్కలను తొలగించి రైతులు వడ్లు పోసుకోవడానికి గ్రామ ప్రజలందరికీ సమక్షంలో చదును చేయించడం జరిగింది. కానీ కొంతమంది గ్రామ పాలక వర్గాన్ని మరియు గ్రామ కమిటీ సభ్యులను అభసుపాలు చేయడానికి దురుద్దేశంతో రెచ్చగొట్టి రెండు గ్రామాల మధ్య గొడవ పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని కావున గ్రామ ప్రజల విన్నపం మేరకు వరద కాలువ ఆనుకొని ఉన్న గ్రామాలు ఎలాగైనా మిగులు భూమిని చదువు చేసుకుని రైతుల అవసరం వాడుకునే విధంగా ఇట్టి స్థలంలో కూడా మా రైతులకు అవసరం కు ఉపయోగపడేలా సహకరించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చౌటుపల్లి లావణ్య అంజయ్య, తుమ్మల పుష్ప రాజారెడ్డి, నేరెళ్ల శ్రీధర్, మేడి చెలిమెల రవి, సుంక గణేష్ ఆత్మకూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగులకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

### టిఎన్జిఓ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్

**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యోగులపై మరియు ఉద్యోగ సంఘాలపై నిన్న బి.జే.పి. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, టి.ఎన్.జీ.ఓ. కేంద్ర సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల ఉద్యోగులందరూ కూడా నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై, అన్ని మండల మరియు డివిజన్ కేంద్రాలలో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు చేసినారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు గంగుల సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి మామిడి రమేష్,, క్లాస్ ఫోర్త్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య మరియు పలు శాఖల సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొని నిరసన ప్రదర్శనలు చేపట్టారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే గత 70 సంవత్సరాల క్రితమే తెలంగాణ పేరుతో ఉద్యోగ సంఘం ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం 42 రోజులు సకల జనుల సమ్మె, పెన్డౌన్, సాగరహారం, వంటవార్పు, రైలు రోకో లాంటి ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులను నిన్న బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానిస్తూ మాట్లాడడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగులను ఈ విధమైన అనుచిత వ్యాఖ్యలు చేసి తీవ్రంగా బాధపెట్టిన బండి సంజయ్ బేషరతుగా తెలంగాణ ఉద్యోగులకు మరియు సంఘాలకు బహిరంగ క్షమాపణ తెలపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇకముందు కూడా ఉద్యోగుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని




వారిని ఈ సందర్భంగా హెచ్చరించారు. టీజీవో జిల్లా అధ్యక్షులు గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ తెలంగాణ ఉద్యోగులందరికీ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవిబాబు, విష్ణువర్ధన్, షాహిద్ బాబు, రవిచంద్ర, రవీందర్, రాజేందర్, గణేష్, రవికుమార్, ప్రమోద్, ఖాన్, మమత, శైలజ, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగ్గురు కరెంటు మోటర్ల దొంగల అరెస్టు, రిమాండ్

**చిగురుమామిడి అక్టోబర్ 31 ( ప్రజా మంటలు):** చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, రేకొండ గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద ఉంచిన నాలుగు మోటారు లను దొంగతనాలు చేసిన నవాబుపెట్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు సీత, రాజు ఎలుకపల్లి పర్షయ్య, ఎన్నెం నీరజ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తిమ్మాపూర్ సీఐ శశిధర్ రెడ్డి, చిగురుమామిడి ఎస్ఐ దాస సుధాకర్ తెలిపారు.

**వివరాల్లోకి వెళితే...**

చిగురు మామిడి మండలంలోని చిగురుమామిడి మరియు రేకొండ గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ భూముల వద్ద బావి నుండి పక్కన పెట్టిన నాలుగు కరెంటు మోటార్లను దొంగతనం చేసినట్లు పిర్యాదు చేయగా గతవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి మోటార్ దొంగలను పట్టుకునే గ్రామంలో చిగురు మామిడిలో వాహనాల తనిఖీ చేస్తున్న సందర్భంలో అనుమానాస్పదంగా ఒక ద్విచక్ర వాహనం డియో స్కూటీ నెంబర్. టిఎస్ 02ఎఫ్‌డి 4571 గల దాని పైన ముగ్గురు వ్యక్తులు కరెంటు మోటార్ తీసుకొని వెళు తుండగా పట్టుకొని పంచుల సమక్షంలో విచారించగా గ్రామములో మద్యం తాగుతూ జల్సాలకు అలవాటు పడి ముగ్గురు కలిసి బావి వద్ద ఉన్న 4 మోటార్లను దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడం తో వారి వద్ద ఉన్న మోటారును, ద్విచక్ర వాహనాన్నిస్వాధీన పరుచుకుని, వారిని ఇంటరాగేషన్ చేయగా గతంలో కూడా చిగురుమామిడి మరియు రేకొండ శివారులో మరో మూడు మోటార్లు దొంగతనం చేసినట్టు ఒప్పుకోవడం జరిగినది. దొంగతనం చేసిన మరో మూడు మోటార్లను పాంబండ టెంపుల్ వద్ద పొదలలో దాచినామని తెలపడంతో టెంపుల్ వద్దకు తీసుకెళ్లి అక్కడ పొదలలో ఉన్న మరో 3 కరెంటు



మోటార్లను సీజ్ చేయడం జరిగినది. నేరాలకు పాల్పడిన ఈ ముగ్గురు వ్యక్తులు రాజు,పర్శయ్య,నీరజ్ లను రిమాండ్ కు తరలించడం జరిగింది. రైతుల పొలాల నుండి మోటార్లను దొంగతనం చేస్తే జైలు వెళ్లడం ఖాయమని అటువంటి వారిపైన పిడి చట్టం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని వారు అన్నారు. దొంగలను పట్టుకొని జైలుకు పంపడంలో కృషి చేసిన చిగురుమామిడి ఎస్సై డి.సుధాకర్, కానిస్టేబుళ్లు రాజశేఖర్, పరుశురాం, మురళి, హో%శీ%గార్డు సమ్మయ్య లను తిమ్మాపూర్ సీఐ శశిధర్ రెడ్డి అభినందించారు.

# ఆదిదేవునికి ఐదు రకాల పూలు మరియు గజ మాలతోప్రత్యేక అలంకరణ

**హన్మకొండ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జిల్లాలోని సిద్దేశ్వర ఆలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా, ఆదిదేవుణ్ణి ఐదు రకాల పూలు మరియు గజమాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. కార్తీక మాసంలో వచ్చే మొదటి సోమవారం సూర్యోదయానికి ముందు బ్రాహ్మి మూహూర్తంలో స్నానాలు ఆచరించి శివుణ్ణి హరహర శంభో అని స్తుతిస్తే పాపాల నుంచి విముక్తి, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. సోమవారం పూజలతో ఆలయ ప్రాంగణం రద్దీ పెరిగింది.





జగిత్యాల శిరిడి సాయిబాబా మందిరములో కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా కార్తీక ప్రథమ సోమవారం ఉసిరి వృక్షం క్రింద శివునికి ఏకా దశ రుద్రాభిషేకం జరిగింది. మాతలు ఉదయం 10:00 గం. నుండి మధ్యాహ్నం 2:00 గం. వరకు రుద్రాభిషేకంలో పాల్గొని అభిషేకాలు చేశారు.

# క్రెడాయ్ దాతృత్వంతో ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేట్ హంగులు


**హన్మకొండ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జిల్లాలోని రెడ్డికాలనీలోని బాసిత్ నగర్ హైస్కూల్ ప్రస్తుతం కార్పొరేట్ విద్యాసంస్థను తలపిస్తోంది. 442 మంది విద్యార్థులు, 11 టీచింగ్ సిబ్బందితో,



వసతులు అంతంత మాత్రంతో ఇబ్బందులు పడుతున్న విషయం క్రెడాయ్ సంస్థ అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి దృష్టికి రాగా, వెంటనే క్రెడాయ్ ప్రతినిధుల తో చర్చించి, స్పందించారు. సుమారు రూ. 6లక్షలతో పనులు చేపట్టి, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. భవనానికి రంగులు వేసి, జాతీయ, రాష్ట్రీయ జంతువులు, పక్షులు, పుష్పాల చిత్రాలు గీయించారు. తరగతి గదులు ఆధునికీకరణ, మొదటి అంతస్తులో బాల్కనీకి గ్రిల్స్, శుద్ధి నీటి ప్లాంటు, చేతులు శుభ్రం చేసుకోవడానికి నూతన నల్లాలు, వంటశాల, మరుగుదొడ్లు, ఆవరణలో ఫ్లోరింగ్, చుట్టూ ప్రహరీ తదితర పనులు చేయించారు. స్టాఫ్, స్టూడెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# జగిత్యాల టిఎస్ఎన్‌పిడిసిఎల్, ఎస్ఈ గా జి. సత్యనారాయణ

**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జి. సత్యనారాయణ, ఎస్ఈ, టిఎస్ఎన్‌పిడిసిఎల్, జగిత్యాల గా జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి కృషి చేస్తానని, అధిక భారం ఉన్న ట్రాన్స్ఫర్మర్ ల కు అదనముగా ట్రాన్స్ఫర్మర్ లు ఏర్పాటు చేస్తామని, డి.డి. లు చెల్లించిన రైతులకు విద్యుత్ కనెక్షన్లు త్వరగా ఏర్పాటు అయ్యేలా చూస్తామని, అదేవిధముగా విద్యుత్ వినియోగదారులందరు ప్రతి నెల విద్యుత్ బిల్లులు నేరుగా



కానీ లేదా ఆన్లైన్ అప్ ల ద్వారా గాని చెల్లించి సంస్థ ద్వారా ఇంకా అభివృద్ధి పనులు చేయడానికి సహకరించాలని కోరారు. జాయిన్ అయినా సందర్భముగా వివిధ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు, అధికారులు, సిబ్బంది ఎస్ఈ ని కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం

**భీమదేవరపల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతి సందర్భంగా ముల్కనూర్ ఏకెవిఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల




ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ%ూ%. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడని అన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా, దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడని కొనియాడారు. 2014 నుండి దేశం ఏటా పటేల్ జన్మదినమైన అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్ లేదా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్ల కుమారస్వామి, చిట్యాల నరేష్, సుప్రియ, అరుణ, శనిగరం ఐలయ్య, పోలు శ్రీనివాస్, చెప్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల ఖర్చు రాజకీయ పార్టీలే భరించేలా చేయాలి

మునుగోడు లాంటి ఉప ఎన్నిక భారతేదేశానికి అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలి. సవాళ్లు విసురు కుంటూ..రాజకీయ పార్టీలు ఆడుతున్న రాజకీయ వ్యూహంలో ప్రజలు ఎందుకు చిక్కుకోవాలన్నది కూడా ఆలోచించాలి. బిజెపి సవాళ్లకు, టిఆర్ఎస్ ప్రతి సవాళ్లకు మునుగోడు వేదికగా మారింది. గతంలో కూడా హుజారాబాద్ ఇలాగే సాగింది. దేశంలో ఇలాంటి ఎన్నికలను ఎందుకు ప్రజలపై రుద్దాలి. ఎందుకు ప్రజా ధనాన్ని వృధా చేయాలి. అలాగే ప్రజల పన్నులతో కట్టిన డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు ఇలా ఉప ఎన్నికలో ఖర్చు చేసే విధానం పోవాలి. ఎవరు ఉప ఎన్నికకు కారకులైతే వారే లేదా వారి పార్టీ భరించేలా చట్టం తీసుకుని రావాలి. రాజకీ పార్టీలకు ప్రజలంటే ఆటలాగా మారింది. అక్రమంగా సంపాదిం చిన డబ్బును నీళ్లప్రాయంగా ఖర్చుచేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నా యని ప్రకటించుకున్న టిఆర్ఎస్ గత ఎనిమిదేళ్లుగా మునుగోడును ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలి. విపక్ష ఎమ్మెల్యేలు ఉంటే నియోజక వర్గంను పట్టించుకోరా అన్నదానికి కెసిఆర్ సాధానం చెప్పాలి. ప్రధాన సమస్యలైన తాగు, సాగునీటి ప్రాజెక్టులు వంటి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పైపచ్చు అన్ని సమస్యలను పరిష్కరిం చామని బుకాయి స్తున్నారు. మునుగోడలు ఫ్లోరోసిన్‌ను పాదోలామని అధికార టిఆర్ఎస్ గప్పాలు కొడుతోంది. మిషన్ భగీరథతో కేసీఆర్‌కు జాతీయస్థాయి గుర్తింపు వచ్చిందని పోజు కొడుతోంది. అందుకే రాష్ట్రాన్ని దేశానికే రోల్‌మాడల్‌గా చూపాలని, తెలంగాణ పథకాలు అమలు చేయాలన్న ఆలోచనతో కేసీఆర్ 'భారత రాష్ట్ర సమితి' బీఆర్ఎస్ పేరుతో జాతీయపార్టీని స్థాపించామని ప్రచారంలో ప్రకటించుకుంటున్నారు. నిజానికి బయటివారికి ఇది వినసొంపుగానే ఉన్నా మునుగోడులో ఉన్న ప్రజలు ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం లేదు. బిజెపి కూడా దేశాన్ని ఉద్ధరించామన్న రీతిలో ఉప ఎన్నికల ప్రచారంలో డాంబికాలు పలుకుతోంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాంతీయ పార్టీగా ఏర్పడిన టీఆర్ఎస్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాన చేసే శామని చెప్పుకోవడం వింతల్లోవింత. ఇంతింతై వటుడింతై అన్నట్టు కెసిఆర్ కుటుంబ ఆస్తులు పెరిగాయి. వారికి పొలిటికల్ పదవులు పెరిగాయి. ఓ ప్రాంతీయ పార్టీ తనస్థాయిలో రాష్ట్రాలన్ని బాగా అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని వదిలి, స్వలాభం కోసం చూసుకుంటూ.. కేంద్రాన్ని తిట్టిపోసుకుంటూ.. జాతీయ స్థాయిలో రాజకీయం చేస్తామనడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలో తనకంటూ ప్రత్యామ్నాయమే లేదనే పరిస్థితులను కల్పించడం ద్వారానే ఇవాళ టిఆర్ఎస్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ఎపిలో జగన్ ఇదే తరహా రాజకీయాలను మరో రకంగా చేస్తున్నారు. తన మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రమంతా బ్రహ్మాండంగా అభివృద్ధి సాధించిందని గొప్పలు చెబుతున్నారు. రోడ్ల పరిస్థితి చూస్తే ఎవరు ఏమిటో చెప్పుకోవచ్చు. జాతీయ పార్టీలుగా చెప్పుకొనే కాంగ్రెస్, బీజేపీలు కూడా తక్కువ తినలేదు. అధికారంలో ఎనిమిదేళ్లుగా ఉన్న బిజెపి వల్ల సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఉప ఎన్నికలు వచ్చేలా చేసి తొడ గొట్టడం అహంకార రాజకీయాలకు పరాకాష్ట. తమకున్న ఐదేళ్ల కాలాన్ని ప్రశాంతంగా అభివృద్ధే లక్ష్యంగా, మానవ ప్రగతే ధ్యేయంగా పరిపాలన సాగించి ఉంటే



దేశంలో సమస్యలు ఉండేవి కావు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ప్రజామోదాన్ని పెంచుకోవాల్సిన కాంగ్రెస్, బీజేపీలు, ప్రాంతీయ పార్టీలు పరస్పర సవాళ్ల కోసం ఉప ఎన్నికలను ప్రజలపై రుద్దడం, ప్రజాధనాన్ని వృధా చేయడం అలవాటుగా చేసుకున్నాయి. మాతృ సంస్థ కాంగ్రెస్‌ను వదిలిపెట్టి, బీజేపీలో చేరడం అన్నది రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత స్వార్థం తప్ప ఇందులో ప్రజలకు మేలు చేసే అంశం ఎక్కడా లేదు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ద్వారా బిజెపి కూడా తొడగొట్టడంతోనే మునుగోడు ఉప ఎన్నిక వచ్చింది. దీంతో తెలంగాణ ప్రజలపై ఉపఎన్నికల భారం పడింది. వందలు, వేల కోట్ల ప్రజాధనం మంచినీళ్లలా ఖర్చువుతున్నది. ఈ పాపం ఎవరిదో ప్రజలకు తెలియనిది కాదు. అయితే ఈ ఖర్చు చేసిన డబ్బును ఎవరి ఖాతాల్లో వేసుకుంటారో ప్రజలకు అన్ని పార్టీలు జవాబు ఇచ్చు కోవాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేస్తేనే మునుగోడు సీటు ఖాళీ అయి ఉప ఎన్నిక వచ్చింది. ఆయనే ఇప్పుడు బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు. మునుగోడులో బిజెపికి బలం ఏ మాత్రం లేకున్నా, ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకమూ లేకున్నా, వివాదాలను, సెంటిమెంట్లను, రెచ్చ గొడుతూ బీజేపీ ఉప ఎన్నికల్లో గెలువడం ద్వారా టిఆర్ఎస్‌కు సవాల్ విసరాలన్న కుతంత్రంతో నిలబడ్డది. ఒకవ్యక్తి పార్టీ మారినంత మాత్రాన అతనికి గంపగుత్తగా మళ్లీ ప్రజలు ఓట్లన్నీ పడతాయనుకుంటే భ్రమే కాగలదు. కేంద్రంలో, కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపి దేశానికి గానీ, రాష్ట్రాలకు గానీ చేసిందేమీ లేదు. మోడీ అద్భుత నిర్ణయాలతో దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిందీ లేదు. ఆ పార్టీ అధికారంలో లేని రాష్ట్రాలను, విపక్ష పార్టీల నాయకులను వేధించడం, ఆయా ప్రభుత్వాలను కూల్చడం తప్ప చేసిందేమీ లేదు. దీంతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రేపటి ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి మళ్లీ గెలిచినా సవాళ్లే తప్ప ఒరిగేదేమీ లేదు. ఒకవేళ ఓడిపోయినా ఉభయ తెలుగు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించడం ద్వారా మంచి చేయాలన్న సంకల్పాన్ని కూడా బిజెపి ప్రదర్శిస్తుందన్న భరోసా లేదు. ఏ విధంగా చూసినా ఇప్పుడు రాష్ట్రంలో కానీ, భవిష్యత్తులో దేశంలో కానీ ఉప ఎన్నిక కోసం రాజీనామాలు చేసే సంస్కృతి పోవాలి. రాజీనామాలు చేసి సవాళ్లు విసిరే వారికి లేదా ఆ పార్టీకి ఉప ఎన్నికలో పాల్గొనకుండా చేయాలి. ఇలా ఉప ఎన్నిక వల్ల దేశాభివృద్ధికి విఘాతం తప్ప ప్రయోజనం ఉండదని గుర్తించాలి. ప్రజలు ఇలాంటి రాజకీయ నేతలపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి ఉప ఎన్నికలు రాకుండా ఎదుర్కోవాలి. ఉప ఎన్నికలకు కారకులైన వ్యక్తులకు, పార్టీలకు బుద్ధి చెప్పాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.





## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## పచ్చని చెట్టు

రామాపురంలో గంగరాజు అనే రైతుకు ఇద్దరు కుమారులున్నారు. వారు సూర్యం,చంద్రం. అస్థి పంపకంలో భాగంగా తనకున్న నాలుగు ఎకరాల పొలాన్ని ఇద్దరు కుమారులకు చెరో రెండు ఎకరాలు ,రెండు మామిడి చెట్లను చెరో ఒకటి పంచి ఇచ్చాడు



చంద్రం కు వచ్చిన పొలంలో రెండు మామిడి చెట్లు ఉన్నాయి. ఆ రెండు చెట్లు తనకే చెందాలని చంద్రం అన్నాడు. తనకు, పిల్లలకు తినడానికి అందులో ఒక చెట్టు కావాలని సూర్యం అడిగాడు. మొక్క నాటి, చెట్టుగా ఎదగడానికి చాలా సంవత్సరాల సమయం పడుతుంది, కనుక గంగరాజు సూర్యం కోసం ఒక ఉపాయం ఆలోచించాడు.

"సూర్యం తన చెట్టు పళ్ళలో సగం చంద్రానికి ప్రతి సంవత్సరం ఇవ్వాలని, సూర్యం తన స్వంత పొలంలో చెట్టు పెంచుకున్న తర్వాత ఈ చెట్టును చంద్రానికి అమ్మవచ్చు "అని గంగరాజు నిర్ణయించాడు. కుమారులిద్దరు తండ్రి మాట ను అంగీకరించారు.

ప్రతి సంవత్సరం సూర్యం తన చెట్టు యొక్క సగం పళ్ళను తమ్మునికి ఇస్తున్నాడు. క్రమక్రమంగా చంద్రంలో అసూయ మొదలయింది. అన్న కిచ్చిన మామిడిచెట్టు నీడ వల్ల తన పంట పండడం లేదని చెట్టును తనకు అమ్మాలని లేదా చెట్టును కొట్టేయాలని సూర్యానికి చెప్పాడు. పచ్చని చెట్టును నరకడానికి సూర్యానికి మనసు రాలేదు. తమ్మునికి అమ్మడానికి సిద్ధపడినాడు. తండ్రి గంగరాజు జోక్యం చేసుకుని చంద్రాన్ని మంద లించాడు." సూర్యం నాటిన చెట్టు , కాయలు కాసేవరకు ఓపిక పట్టుమని ,నీకు సగం పళ్ళు ఇస్తున్నాడు కదా! నీకు వచ్చే నష్టం ఏమి లేదు " అని అన్నాడు. తండ్రి మాటలు చంద్రానికి రుచించలేదు.

ఒకరోజు రాత్రి చంద్రం అన్న మామిడిచెట్టు కాండం దగ్గర కిరోసిన్, కర్రలను పొగుచేసి తగులబెట్టాడు.చెట్టు కాండం సగం కాలిపోయింది. ఇది చంద్రం పనే అని గంగరాజు చంద్రాన్ని మందలించాడు. చంద్రం మొండిగా తండ్రికి ఎదురుతిరిగాడు. గౌరవం పోతుందని గంగరాజు వెనక్కి తగ్గాడు. విచిత్రంగా ఒక సంవత్సరం లోపే చంద్రం మామిడి చెట్టు ఎండిపోయింది. సూర్యం చెట్టు యొక్క పళ్లు రెండు కుటుంబాలకు ఉపయోగపడినవి.

చంద్రానికి తన తప్పు అర్థమైంది.అన్నను చెడగొట్టదానికి పచ్చని చెట్టుకు నిప్పు పెడితే, దేవుడు తన చెట్టును పనికిరాకుండా చేసాడు. తండ్రి, అన్న లను క్షమాపణ కోరాడు.

– దుర్గమ్ భైతి
రామునిపట్ల, సిద్దిపేట
99590 07914

# భావగీత కవితాలోకాన కల్పవల్లి.. దేవులపల్లి

## నవంబర్ 1... కృష్ణశాస్త్రి జన్మదినం

ఆయన కవిత్వంలో భావుకత్వం వెల్లివిరుస్తుంది.. ఆయన రాసే గీతాల్లో లాలిత్యం పాఠకులను తన్మయత్వంలో మునిగితేలేలా చేస్తుంది. తెలుగు కవిత్వ లోకాన ఆయన ఓ ప్రముఖ అధ్యాయం. తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం. ఆంధ్రా షెల్లీగా ప్రఖ్యాతి గాంచి "కృష్ణపక్షం" వంటి గొప్ప రచనను తెలుగు పాఠకులకు అందించిన ఆ మేటి సాహితీ దురంధరుడే "దేవులపల్లి కృష్ణశాస్త్రి". దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రామచంద్ర పాలెం గ్రామంలో తమ్మన్నశాస్త్రి, సీతమ్మ దంపతులకు నవంబరు 1, 1897 తేదీన జన్మించారు. అతని విద్యాభ్యాసమంతా పిఠాపురం పాఠశాలలో సాగింది. పాఠశాల రోజుల్లోనే కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం వంటి రచయితల వద్ద ఆంగ్ల సాహిత్యాన్ని



ఔపోసన పట్టాడు కృష్ణశాస్త్రి. 1918లో విజయ నగరం వెళ్లి డిగ్రీ చేస్తున్న రోజుల్లోనే ఆయనకు కవిత్వం రాయడం పట్ల మమకారం ఏర్పడింది. డిగ్రీ పూర్తి చేసి పెద్దాపురంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాక ఆయన పూర్తిస్థాయిలో రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు. బ్రహ్మసమాజం లోను, నవ్య సాహితీసమితి లోను సభ్యునిగా, భావ కవిత్వోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. 1922లో కృష్ణశాస్త్రి సతీమణి అర్థాంతరంగా మరణించడంతో కొన్నాళ్లు అదే బాధలో గడిపారు ఆయన. అదే బాధలో అనేక విషాద కవితలు రాశారు. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి ఖండకావ్యాలు అలా పుట్టినవే. 1929లో రవీంద్ర నాథ్ టాగుర్‌తో ఏర్పడిన పరిచయం కృష్ణశాస్త్రి జీవితాన్ని మరో మలుపు తిప్పింది. మరిన్ని కవితా రచనలను చేసేలా ప్రేరేపించింది.

లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం – కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. చందమామ లోని చల్లదనాన్ని, మందార పువ్వులోని మకరందాన్ని, గుండెలోని ఆర్ద్రతని రంగరించి రాస్తే అది కృష్ణశాస్త్రి పాటవుతుంది. పట్టు పరికిణిలో ఒదిగిన సింగారం కృష్ణశాస్త్రి పాట. ఆయన తెలుగు పదం అమ్మమ్మ చేతిలో నేతి నైవేద్యం. వర్షం వచ్చేముందు వీచే చల్లనిగాలి తెమ్మెర తనువును తాకితే ఎంత పులకరిస్తామో, కృష్ణశాస్త్రి కవిత వింటుంటే అదే పులకరింత వీనుల విందుగా వస్తుంది. భావ కవిత్వానికి సినిమా పాటల ద్వారా ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేసిన అతి కొద్ది మంది కవులలో కృష్ణశాస్త్రి ముందుంటారు. తెలుగు సినిమాల్లో జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అని భరతమాతను కీర్తించినా, జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్య ధాత్రి.. అంటూ దేశభక్తిని చాటినా.. ఆకులో ఆకునై , పువ్వులో పువ్వునై , నునులేత రెమ్మనై, సెలయేటిలో పాటనై, తెరచాటు తేటినై , నీలంపు నిగ్గునై... అని మగువ ఆర్ద్రతకు పెద్దపీట వేసినా అది కృష్ణశాస్త్రికే చెల్లింది. భావ కవిగా, 'ఆంధ్రా షెల్లీ 'గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో 'మల్లీశ్వరి (1951)'తో చిత్రరంగంలో అడుగుపెట్టి, సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించి, మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించాడు. 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు.

పిలచిన బిగువటరా, ం
మనసున మల్లెల మాలలు,
ఆకాశ వీధిలో హాయిగా,
ఇది మల్లెల వేళయనీ,
ఔనా.. నిజమేనా? సడి సేయకో గాలి
ప్రతి రాత్రి వసంత రాత్రి,
రానిక నీకోసం, ఆకులో ఆకునై,
ఆరనీకుమా ఈ దీపం,
గోరింట పూచింది,
పగలైతే దొరవేరా,
గట్టుకాడ ఎవరో, కుశలమా.. నీకు కుశలమేనా,
చుక్కలతో చెప్పాలని, అడుగడుగున గుడి ఉంది,
రావమ్మా మహాలక్ష్మి,
ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు,
ఈనాటి బంధం ఏనాటిదో,
వేళ చూస్తే.. సందె వేళ,
చీకటి వెలుగుల కౌగిటిలో,
పాడనా తెనుగు పాట,

మావి చిగురు తినగానే, లాంటి పాటలు సినీ సాహిత్యంలో అజరామ రాలు. 1975లో– ఆంధ్ర విశ్వవిద్యాలయం – కళాప్రపూర్ణ, 1978లో సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ దేవులపల్లి ని వరించాయి. 1964 లో తిరుపతిలో అన్నమయ్య జయంతి ఉత్సవంలో కృష్ణశాస్త్రి పాల్గొన్నారు. ఆయన వెంట బాలాంత్రపు రజనీ కాంతరావు కూడా వెళ్ళారు. ఉపన్యాసం చదివేందుకు ఉద్యుక్తుడైన కృష్ణశాస్త్రి గొంతు బొంగురు పోయింది. దాంతో తన ఉపన్యాసాన్ని రజనీకాంతరావు చేత చదివించారు. వైద్య పరీక్షల్లో అది గొంతు క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. మద్రాసులో కృష్ణశాస్త్రి స్వరపేటికను తొలగించారు. స్వరపేటిక తొలగించిన తరువాత కృష్ణశాస్త్రి దాదాపు పదహారేళ్లు బ్రతికినా, కంఠం మూగవోయినా, కలం నిరంతరంగా, అనేక సినిమాలకు పాటలు, ఆకాశవాణికి లలిత గీతాలు రాశారు. 1980, ఫిబ్రవరి 24న కృష్ణశాస్త్రి మరణించారు. తెలుగు దేశపు నిలువుటద్దం బద్దలైంది. షెల్లీ మళ్లీ మర ణించాడు' అంటూ కృష్ణశాస్త్రి చనిపోయిన రోజున శ్రీశ్రీ రోదించాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ స్పందిస్తూ 'ఒక్క షెల్లీ యే కాదు, కీట్స్, వర్డ్స్‌వర్త్ వంటి మహాశయుల సంయుక్త స్వరూపం కృష్ణశాస్త్రి' అన్నారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# ఉప ఎన్నికతో బిజెపికి ప్రజల గుణపారం తప్పదు

## లెఫ్ట్ నేతలు తమ్మినేని, కూనంనేనిల విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్31:** మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలువబోతున్నాడని లెఫ్ట్ పార్టీల నేతలు ప్రకటించారు. బిజెపికి ఈ ఉప ఎన్నికతో గగుణపాఠం తప్పదని తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు తెలిపారు. మునుగోడులో బిజెపికి వ్యతిరేకంగా తమ పార్టీ నిర్ణయం తీసుకుని అందుకు



అనుగుణంగా పనిచేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. సోమవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ నేతలు ఆదివారం అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని, బీజేపీ కుట్రలో భాగంగానే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని మండిపడ్డారు. తెలంగాణలో టీఆర్ఎస్‌కు పోటీ మేమే అని చెప్పేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కుట్రను సీపీఎం ఖండిస్తుందని, బీజేపీ ప్రభుత్వాలను కూలస్తోందని, మునుగోడులో గెలిస్తే రాష్ట్రంలో పాగా వేస్తామని చెప్పి అమిషా చెప్పారని గుర్తు చేశారు. స్వామిజీలు చెప్పిన నెంబర్–2 అమిత్ షానే కదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పార్టీ కూలదోస్తామని స్వామిజీలు చెబుతున్నారన్నారు. బీజేపీ నేతలు భాష, అడ్డూ అదుపు లేకుండా ఉందన్నారు. రాజగోపాల్ రెడ్డి మూడేళ్ల నుంచి బీజేపీతో అక్రమ సంబంధం నెరిపాడని విమర్శించారు. కమ్యూనిస్టులను రెచ్చగొటి పోటి చేయడం ద్వారా గెలుపొందాలని చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఓ ప్రమాదం ముందుకు వచ్చిందని, రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ అదిపెద్ద సమస్య అన్నారు. టీఆర్ఎస్‌కే తాము మద్దతు ఇస్తున్నామ్ని, మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ, సీపీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించ నున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులంతా పాల్గొంటారన్నారు. ఇదిలావుంటే కమ్యూనిస్టులపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. చట్టాలు, వ్యవస్థపై నమ్మకం లేని వ్యక్తం బండి సంజయ్ అని, అసహనంతో మాట్లాడుతున్నారని. అడ్డంగా దొరికినా బుకాయిస్తున్నారంటూ ఘాటూనే స్పందించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధం లేని విషయాల్లో బండి సంజయ్ ఎందుకు మాట్లాడుతు న్నాడని ప్రశ్నించారు. ఢిల్లీ డీల్‌పై నువ్వెందుకు ప్రమాణాలు చేస్తున్నావని ప్రశ్నించారు. ధైర్యం, దమ్ము ఉంటే మోదీతో ప్రమాణం చేయించాలని డిమాండ్ చేశారు. దేవుడంటే భక్తి లేదని, నమ్మకం లేదని, మతంపేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీలు వేల కోట్లు తీసుకున్నారని అబద్దాలు ప్రచారం చేస్తున్నాడని, బీజేపీని గద్దె దించేందుకే తాము లౌకిక శక్తులతో పోరాటం చేసేందుకే కలిశామన్నారు. సంజయ్ దమ్ముంటే రాజ్యాంగంపై ప్రమాణం చేయాలని, బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించారు. వారికి ఎన్ని వేల కోట్లు ఇచ్చారని నిలదీశారు. మీరు చేస్తే సంపారం.. తాము పొత్తు పెట్టుకుంటే తప్పా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ వ్యవస్థలా సీబీఐ తయారైందని, చాలా రాష్ట్రాలు సీబీఐని బహిష్కరించాయన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోకి సీబీఐ అనుమతి లేదని జీవో ఇచ్చిందని, వచ్చే ఎన్నికల్లో రూపాయి ఖర్చు పెట్టకుండా ఎన్నికల బరిలో ఉంటామని ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు చేసి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయవచ్చా? అని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడూ తప్పు చేయరని, సిద్ధాంత ప్రకారమే పోరాటాలుంటాయని స్పష్టం చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రాజకీయాలను మోదీ భ్రష్టు పట్టించారని, తెలంగాణకు అన్నిరంగాల్లో అన్యాయం చేశారని ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇక్కడో మా మాట్లాడుతాడని, ఢిల్లీలో చప్పుడు చేయడని విమర్శించారు. కమ్యూనిస్టులు కొత్తగా పొత్తులు పెట్టుకోలేదని, తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందుకే టీఆర్ఎస్‌తో కలిసి పని చేస్తున్నామన్నారు. మునుగోడు ఎన్నికల్లో ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. రాజగోపాల్‌రెడ్డి స్వార్థం కోసం ఉప ఎన్నిక వచ్చిందని పల్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మునుగోడులో బీజేపీ మూడోస్థానానికే పరిమితమవుతుందని స్పష్టం చేశారు.

# ఉద్యోగ సంఘాలు ఏనాడు తలవంచలేదు

**ఉద్యమంలో అణచివేతను సైతం లెక్క చేయలేదు**

**బిజెపి నేతలు ఏనాడూ ఉద్యోగా సంఘాలకు అండగా లేరు**

**మాజీ మండలి చైర్మన్ స్వామిగౌడ్ విమర్శలు**

**హైదరాబాద్,అక్టోబర్31:** ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికీ లొంగలేదు, ఎప్పటికీ లొంగిపోరని టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు, టీఆర్ఎస్ పార్టీ నేత స్వామిగౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యోగా సంఘాలు ఎవరికీ అమ్ముడుపోవన్నారు. ఉద్యోగుల వేతనాల కోసం సంఘాలు పోరాడుతూనే ఉంటాయని చెప్పారు. ఈరోజు ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఎక్కడున్నారని స్వామిగౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ నేతలు దేవీ ప్రసాద్, సుబ్బారావుతో కలిసిన స్వామిగౌడ్ మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులపై బీజేపీ నేతల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, వారి వాఖ్యలు ఉద్యోగుల కుటుంబాలను బాధపెడుతున్నాయని చెప్పారు. నాడు ఉద్యోగాలు పోతాయని బెదిరించినప్పటికీ భయపడ కుండా ఉద్యమంలో పాల్గొన్నామని చెప్పారు. లాఠీ దెబ్బలు తిని జైళ్లకు వెళ్లినప్పుడు ఎప్పుడైనా ఓదార్చారా అని నిల దీశారు. ఆర్థిక ఒడిదొడుకులు ఉన్నప్పుడు జీతాలు ఆలస్యమవడం సహ జమన్నారు. గతంలోనూ పలు సందర్భాల్లో జీతాలు ఆలస్యమయ్యాయని వెల్లడించారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఉద్యోగులే ప్రభుత్వానికి అండగా నిలిచారని ఆయన చెప్పారు. తెలంగాణ కావాలనే ఆకాంక్షను ఉద్యోగులు బహిరంగంగా సమర్థించారని.. ఉద్యమాల్లో పాల్గొన్నారని, అభివృద్ధిలోనూ భాగస్వాములవుతామని స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి పోడు యాత్ర చేసినప్పుడు కూడా టీఎన్జీవోలు మద్దతిచ్చారని గుర్తుచేశారు. బీజేపీ నేతల అనుచిత వ్యాఖ్యలతో ఆ పార్టీ అభిమానులు కూడా వారికి దూరమవుతారని హెచ్చరించారు. బండి సంజయ్ ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని టీఆర్ఎస్ నేత దేవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. బండి ఇలాంటి వ్యాఖ్యలు ఇదే మొదటిసారి కాదని, గతంలోనూ నోరు జారారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని నుంచి బండి సంజయ్ వరకు తెలంగాణ ఆకాంక్షలపై గతంలో కామెంట్లు చేశారని విమర్శించారు. తెలంగాణ కోసం చివరి వరకు నిలబడిన వాళ్లు టీఎన్జీవోలన్నారు.

టీఎన్జీవో నేతలు ఎక్కువ మంది టీఆర్ఎస్‌లో ఉన్నారని బీజేపీ అక్కసని విమర్శించారు. ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరిస్తున్న టీఆర్ఎస్‌కు ఓటె య్యాలని పిలుపునిస్తే తప్పేంటని దేవీప్రసాద్ ప్రశ్నించారు. సకలజనుల సమ్మె 42 రోజులు చేస్తే బండి సంజయ్ ఏనాడు మద్దతు తెలుప లేదన్నారు. కరీంనగర్ జిల్లాలో లక్షమంది సమ్మెచేస్తే అటువైపు కూడా రాలేదని విమర్శించారు. నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులకు తమ మద్దతు ఉంటుందని చెప్పారు. సీఎం కేసీఆర్‌తో ఉద్యోగ సంఘాలది పేగు బంధమని, అన్నదమ్ముల బంధమని పార్టీ నాయకువు సుబ్బారావు అన్నారు.

# చేనేతపై 5 శాతం జిఎస్టీ ఎత్తేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వ్యాపారం కాదని.. వృత్తి అని చెప్పారు. చేనేత వృత్తిదారుల్లో అత్యధికంగా నిరుపేదలే ఉన్నారని వెల్లడించారు. సంక్షోభంలో ఉన్న చేనేత రంగానికి తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో పూర్వ వైభవం తీసుకొచ్చామన్నారు. చేనేతలను ఆదుకొనేలా సబ్సిడీపై ముడి సరుకులు ఇస్తున్నామని చెప్పారు. బతుకమ్మ చీరలను చేనేతల ద్వారా తయారు చేయించి వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. చేనేత కళాకారుడి నైపుణ్యం, సృజనాత్మకతపై ఆధారపడి ఈ రంగం మనుగడ సాగిస్తున్నదని తెలిపారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న చేనేత రంగంపై



కేంద్ర ప్రభుత్వం 5 శాతం జీఎస్టీ విధించడం తగదని పేర్కొన్నారు. చేనేత రంగంపై ఆధారపడి న లక్షలాది మంది కార్మికులకు తీరని అన్యాయం చేసే నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని, లేనట్లయితే నేతన్నల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. చేనేత ఉత్పత్తులపై కేంద్రం విధించిన ఐదు శాతం జీఎస్టీని రద్దు చేయాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ డిమాండ్ చేశారు. జీరో శాతానికి జీఎస్టీ అమలు చేయాలని కోరారు. చేనేత కార్మికులు రాసిన లక్షలాది పోస్ట్ కార్డులను ఆబిడ్స్ జనరల్ పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేశామన్నారు. హ్యాండ్లూమ్ అండ్ పవర్లూమ్ కార్పొరేషన్ చైర్మన్లు, నేతన్నలకు మద్దతు తెలిపారని చెప్పారు. కేంద్రం జీఎస్టీని అమలు చేయడం వల్ల చేనేత కార్మికులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వారసత్వంగా వచ్చే చేనేత వృత్తిపై కేంద్రం పన్నులు విధించడం దారుణమన్నారు. చేనేత పరిశ్రమలపై ఐదు శాతం జీఎస్టీని ఎత్తివేసే వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఎల్ రమణ అన్నారు. నేత కార్మికులు అబిడ్స్ పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసిన లక్షలాది పోస్టుకార్డులను ప్రధానమంత్రి మోడీకి పంపుతున్నామన్నారు. చేనేతపై కేంద్రం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిజాం కాలేజ్ గ్రౌండ్ నుంచి అబిడ్స్ పోస్టాఫీస్ వరకు చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, హ్యాండ్లూమ్ అండ్ పవర్లూమ్ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. అయితే ర్యాలీలో పాల్గొన్నవారికి టీఆర్ఎస్ పార్టీ లీడర్లు టోకెన్లు ఇచ్చారు. టోకెన్లు ఇస్తేనే..5వందల రూపాయలు ఇస్తున్నారన్నారు ర్యాలీకి వచ్చినవారు. నిరసన కార్యక్రమం తర్వాత..సీఎం కేసీఆర్, కేటీఆర్ ఫోటోలతో కూడిన ప్లకార్డులను రోడ్డుపై పడేసి..టోకెన్లు తీసుకుని వెళ్లిపోయారు.

## మునుగోడు ఎన్నిక ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

**చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. నవంబర్ 3న జరిగే ఎన్నకల రోజు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల పోలింగ్ జరుగుతుం దన్నారు. నియోజకవర్గంలో 2.41 లక్షల మంది ఓటర్లు ఉన్నారని.. 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. అర్బన్‌లో 35, రూరల్‌లో 263 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలో 5686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉంటే.. 739 మంది మాత్రమే అప్లై చేసుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. ఇప్పటికే ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందన్నారు. 1192 మంది సిబ్బంది పోలింగ్ విధులు నిర్వర్తిస్తారని చెప్పారు. మంగళవారం సాయంత్రం తర్వాత బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం ఉన్నట్లు వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి సహా ముగ్గురు అధికారులు ఉంటారని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లు గంట ముందే సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.**

## పూనం కౌర్ వస్తే ఇన్ని విమర్శలా..!


### రాహుల్ చేయిపట్టుకుంటే అనుమానాలా

### మండిపడ్డ కాంగ్రెస్ మహిళా నేత కొండా సురేఖ

**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు):** ఇటీవల రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొన్న సిని నటి, పూనమ్ కౌర్ పాల్గొనడంపై బీజేపీ చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. ఇంత వరకు వైయస్ఆర్, వైయస్ జగన్, చంద్రబాబు నాయుడు లాంటి వారు కూడా పాదయాత్రలు చేశారని, ఎప్పుడు పాదయాత్ర చేయాని బీజేపీ.. రాహుల్ ను విమర్శించే స్థాయి లేదన్నారు. ఇటీవల భారత్ జోడో యాత్రలో పాల్గొన్న పూనమ్ కౌర్ చేతిని రాహుల్ గాంధీ కావాలని పట్టుకోలేదని, వేరే ఉద్దేశంతో పబ్లిక్ లో ఎవరైనా అమ్మాయి చేయి పట్టుకుంటారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆడవాళ్లను తల్లిగా చూస్తుందన్నారు. రాహుల్ చేయి పట్టుకున్న ఫోటోపై బీజేపీ చేస్తున్న విమర్శలు సిగ్గుచేటన్నారు. రాహుల్ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ గట్టిపడుతోందని దానిని చూసే బీజేపీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్న చేస్తోందన్నారు. రాహుల్ యాత్ర పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపుతోందని, కాంగ్రెస్ పార్టీ గతంలోలాగా నాయకులను బతిమాలుకునే పరిస్థితి లేదని.. ఎవరు ఎటువంటి తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అధిష్టానం ఎవరికి సీట్లు కేటాయిస్తే వారి గెలుపు కోసం ప్రయత్నిస్తామన్నారు.

## నేటినుంచి డిజిటల్ రూపీ: ఆర్‌బిఐ

**ముంబయి,అక్టోబర్31:** డిజిటల్ కరెన్సీ ప్రయోగాత్మక ప్రాజెక్టుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బిఐ సిద్ధమయ్యింది. నవంబర్ 1 నుంచి డిజిటల్ రూపీని వినియోగించడాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆర్‌బిఐ సోమవారం వెల్లడించింది. దీన్ని తొలుత ఎంపిక చేసిన టోకు అవసరాలకు వినియోగించడానికి వీలు కల్పించనున్నట్లు పేర్కొంది. సెకండరీ మార్కెట్‌లో ప్రభుత్వ సెక్యూరిటీల్లో లావాదేవీలకు అనుమతించ నున్నట్లు తెలిపింది. వచ్చే నెల రోజుల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో, పరిమిత సంఖ్యలో రిటైల్ అవసరాలకు సంబంధించిన లావాదేవీల్లోనూ డిజిటల్ రూపీ సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది. ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టులో ఎస్‌బిఐ, బిఒబి, యుబిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, యెస్ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, హెచ్‌ఎస్‌బిసి బ్యాంక్‌లు పాల్గననున్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది.



# బ్రిడ్జి కూలిన ఘటన కలచివేసింది

**న్యూఢిల్లీ,అక్టోబర్31(ప్రజామంటలు):** భారత జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా పటేల్ చౌక్ లోని ఆయన చిత్ర పటానికి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఏక్తా దివాస్ గా నిర్వహిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, మంత్రి మీనాక్షి లేఖి పాల్గొన్నారు. ఇదిలావుంటే గుజరాత్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏక్తానగర్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా సర్దార్ వల్లభాయిపటేల్ విగ్రహానికి ప్రధాని మోడీ నివాళులర్పించారు. నర్మదా నదిలోని సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహం పాదాలకు మోడీ పాలాభిషేకం నిర్వహించారు. ఏక్తా దివస్ వేడుకల్లో త్రివిధ దళాల పరేడ్ ఆకట్టుకుంది. భారత ఉక్కు మనిషి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రధాని మోడీ.. స్టాచ్యు ఆఫ్ యూనిటీ వద్ద మరో పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఎదురుగా జంగిల్ సఫారీకి సమీపంలో ఏర్పాటు చేసిన మియావాకి ఫారెస్ట్ గాడంన్, భుల్భులయ్య పార్క్ ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రజలకు అంకితం చేశారు.

## మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు

# ముమ్మాటికీ ఖాయం

- సిఎం కెసిఆర్ సభతో బిజెపిలో వణుకు మొదలు
- బిజెపి అంటే కూలే బ్రిడ్జిలు..ప్రజల ప్రాణాలు నీళ్లపాలు
- అబద్దాలు చెప్పడంలో బండి,కిషన్ రెడ్డి దిట్టలు
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు):** మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ముమ్మాటికీ ఖాయమైందని మంత్రి హరీశ్ రావు చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలో చరిత్ర సృష్టించే విధంగా సిఎం కెసిఆర్ సభ నిర్వహించామన్నారు. సీఎం కేసీఆర్ సభ ప్రజాభిమానాన్ని చాటిచెప్పిందన్నారు. దశాబ్దాల ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని వెల్లడించారు. చండూరులో ఆదివారం నిర్వహించిన సభతో బీజేపీ నాయకులకు కంటిమీద కునుకులేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అబద్దాలకు బీజేపీ డీఎన్ఏగా మారిపోయిందన్నారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్థాయి ఏంటో ఢిల్లీ దూతలే చెప్పారని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇద్దరు నేతలవి నకిలీ మాటలు, వెకిలి చేష్టలని విమర్శించారు. వాళ్ల మాట్లాడే మాటలు.. గల్లీ రాజకీయ నాయకులు కూడా మాట్లాడరని చెప్పారు. నోటికొచ్చినట్లు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని, దిక్కుమాలిన, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గుజరాత్‌లో కేబుల్ బ్రిడ్జి కూలిపోయి వందల సంఖ్యలో మృత్యువాతపడ్డారు. బీజేపీ అంటే కూలిపోయే బ్రిడ్జిలు.. ప్రజల ప్రాణాలు నీళ్లపాలు అని ఆరోపించారు. అక్రమంగా సంపాదించే డబ్బులతో ఎమ్మెల్యేలను లిఫ్ట్ చేసే పనిలో బీజేపీ ఉందన్నారు. మునుగోడులో రీసర్చ్ సెంటర్, వంద పడకల దవాఖాన హామీని బీజేపీ విస్మరించింద న్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక మునుగోడులో నడ్డా సభ రద్దు చేసుకున్నారు. ఈడీలు, సీబీఐలను కేంద్ర ప్రభుత్వం జేబు సంస్థగా మార్చిందన్నారు.మునుగోడు ప్రజలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని మంత్రి స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయన్నారు. అతి ఎక్కువ రైతుబంధు సాయం పొందిన నియోజకవర్గం మునుగోడని తెలిపారు. నియోజకవర్గంలో 40 వేలకుపైగా ఆసరా పింఛన్లు వస్తున్నాయని చెప్పారు. ఎనిమిదేండ్లలో ఏం చేశామో తాము చూపిస్తామని, మరి బీజేపీ ఏం చేసిందో చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచిన ఘనత బీజేపీదేనని విమర్శించారు. బీజేపీ అంటే పెంచుడు.. టీఆర్ఎస్ అంటే పంచుడని మంత్రి చెప్పారు. పార్టీలో చేరికల గురించి బీజేపీ మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టేనని ఎద్దేవా చేశారు. వందల కోట్లు ఆశ చూపి తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయినా బీజేపీ ఎత్తుగడలను ఎమ్మెల్యేలు తిప్పికొట్టారని చెప్పారు. మీరు విలీనం చేసుకోవచ్చుకానీ తాము అదేపని చేస్తే తప్పా అని నిలదీశారు. ఇతర పార్టీల ఎంపీలను బీజేపీలో చేర్చుకుంటే తప్పులేదా అని ప్రశ్నించారు. మోటర్లకు మీటర్లు పెడితే రూ.30 వేల కోట్లు ఇస్తామని కేంద్ర ప్రభుత్వంలో ఆశ చూపిందన్నారు. మీటర్లు పెడితే తక్షణమే రూ.6 వేల కోట్లు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ తెలంగాణ ఆర్థికశాఖకు లేఖ రాసిందని చెప్పారు. అయితే గొంతులో ప్రాణం ఉన్నంతవరకు మీటర్లు పెట్టబోమని సీఎం కేసీఆర్ చెప్పారన్నారు. మోటర్లకు మీటర్ల పేరుతో రైతు మెడలో ఉరితాడు బిగించే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది 65 లక్షల మంది రైతుల జీవితాలతో ముడిపడిన అంశమన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. చేనేతపై జీఎస్టీని తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుందని పచ్చి అబద్దాలు మాట్లాడారని విమర్శించారు. అయితే జీఎస్టీకి ఒప్పుకోబోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. చేనేతపై జీఎస్టీని మినహాయించాలని 2017లోనే రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు. అప్పటి ఆర్థిక మంత్రి ప్రస్తుతం తమ పక్కనే ఉన్నారని.. ఆయనను అడిగి తెలుసుకోవాలని సూచించారు. బీజేపీ నేతలు అసత్యాలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఫ్లోరైడ్ కోసం రూ.800 కోట్లు ఇచ్చామని కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలు చెప్పారని, మిషన్ భగీరథకు రూ.19,200 కోట్లు ఇవ్వాలని నీతిఆయోగ్ సిఫార్సు చేసిందన్నారు. రూ.19 వేల కోట్లు కాదుకదా.. రూ.19 కూడా ఇవ్వలేదన్నారు. హర్ ఘర్ కో జల్ పథకం ఇస్తామన్న 50 శాతం నిధులు ఏవన్నారు. 15వ ఆర్థిక సంఘం మిషన్ భగీరథకు రూ.2350 కోట్లు ఇవ్వాలని చెప్పిందన్నారు. మరి ఆ నిధుల సంగతి ఏంటో కిషన్ రెడ్డి మాట్లాడాలన్నారు. నీతి ఆయోగ్ సిఫార్సులను కేంద్రం తుంగలో తొక్కుతుందన్నారు. కృష్ణా జలాల వివాదంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం 20 ఉత్తరాలు రాసిందన్నారు. కృష్ణా జలాల్లో వాటా తేల్చకుండా కేంద్రం అన్యాయం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. 2014లో ప్రచారానికి వచ్చిన మోదీ పాలమూరు కడతామని హామీ ఇచ్చారని, రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు.

## తుది ఘట్టానికి

# ప్రచార పర్వం

(మొదటి పేజీ తరువాయి)

తమ పంట పండిందని సంతోషపడు తున్నాయి. అన్ని పార్టీలు ఇస్తున్న హామీలతోను, ఇతరత్రా ప్రలోభ కార్యక్రమాలతోను మునుగోడు ఓటర్లు ఆనందంగానే వున్నారు. కానీ ఎవరికి ఓటేస్తారు అని ప్రశ్నిస్తే మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. పార్టీలకు పని చేస్తున్న పోల్ మేనేజ్‌మెంటు సంస్థలతోపాటు వివిధ మీడియా సంస్థలు మునుగోడు ఓటరు నాడి తెలుసుకునేందుకు యత్నిస్తున్నాయి. కులాలు, సంఘాలు, సామాజిక అంశాల ఆధారంగా మునుగోడు ఓటరు నాడి అందిపుచ్చుకునేందుకు వీరు యత్నిస్తున్నారు. ఈక్రమంలో సుమారు 10 శాతం ఎవరెలా ప్రశ్నించినా తమ మనోగతాన్ని వెల్లడించడం లేదని తెలుస్తోంది. గుంభనంగా వ్యవహరిస్తున్న ఈ పది శాతం మంది ఓటర్లే ఉప ఎన్నికలో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేయనున్నారన్నది సుస్పష్టం. నిజానికి సాధారణ ఎన్నికల్లో ఇలా గుంభనంగాను, తటస్థటంగాను వుండే వారి శాతం 2-3కు మించదు. కానీ మునుగోడు ఉప ఎన్నిక ఓ ప్రత్యేక సందర్భంలో రావడం.. ఇక్కడ విజయం సాధించడాన్ని మూడు ప్రధాన పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం వల్ల గుంభనంగాను, నర్మగర్భంగాను వ్యవహరించే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాదాపు 10 శాతం మంది ఎవరి సర్వేలోను పెదవి విప్పకపోవడంతో వారి వ్యవహార శైలి ప్రధాన పార్టీలను హడలెత్తిస్తోంది. ఇప్పటి వరకు పలు చోట్ల కోట్లాది రూపాయలు వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డాయి. అయితే, ఈ మొత్తాలు ఎవరివి అన్నది మాత్రం ఇదమిత్థంగా తేలలేదు. ఈలోగా బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం నోటీసు జారీ చేయడం చర్చనీయాంశమైంది. 5.24 కోట్ల రూపాయలను మునుగోడు నియోజకవర్గంలోని 23 వ్యక్తుల అకౌంట్లకు రాజగోపాల్ రెడ్డి తనయుడు సంకీర్త్ రెడ్డికి చెందిన సుశి ఇన్‌ఫ్రా సంస్థ నుంచి బదలాయింపు చేశారన్నది

ఆరోపణ. నగదు బదలాయింపుపై వివరణ ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డిని ఆదేశించింది. ఆ సంస్థ తన కొడుకు సంకీర్త్ రెడ్డి సారథ్యంలో పని చేస్తోందని, దాని నగదు లావాదేవీలకు సంబంధించి తనకేమీ సంబంధమని రాజగోపాల్ వాదిస్తున్నారు. ఈ విషయాన్ని పక్కన పెడితే.. మంత్రి జగదీశ్ రెడ్డిని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా సీఈసీ ఆదేశాలివ్వడం స్థానికంగా చర్చనీయాంశమైంది. బీజేపీ ఫిర్యాదు మేరకు ఈసీ ఈమేరకు ఆదేశాలిచ్చింది. అయితే, 48 గంటలు ముగిసిన తర్వాత అంటే ప్రచారం చివరి రోజైన నవంబర్ 1న ఆయన ప్రచారం నిర్వహించే అవకాశాలున్నాయి. ఇక ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అక్టోబర్ 30న మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలకేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో పాల్గొని బీజేపీ మీద, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీద నిప్పులు చెరిగారు. బీజేపీ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రచారానికి వస్తారని అనుకున్నా కారణాలేవైతేనేం ఆయన పర్యటన రద్దైంది. దాంతో మునుగోడు ప్రచార సారథులుగా కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి, టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌లకే కమలం పార్టీ పరిమితమైనట్లయ్యింది. మునుగోడులో మొత్తం 2 లక్షల 41 వేల 763 మంది ఓటర్లున్నాయి. కాస్త అటుఇటూగా మహిళా, పురుష ఓటర్లు సమానంగానే వున్నారు. 2014, 2018 ఎన్నికలతో పోలిస్తే కాస్త ఎక్కువగానే ఈసారి ఓటింగ్ శాతం నమోదయ్యే అవకాశాలున్నాయి. అందుకు కారణం ఓటరును ఎలాగైనా పోలింగ్ బూత్‌కు రప్పించేందుకు పార్టీలు పలు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నాయి. దాదాపు 30 వేల మంది మునుగోడు ఓటర్లు హైదరాబాద్ సిటీలోను, దాని చుట్టుపక్కలా వున్నట్లు తెలుస్తుండగా.. వారిని పోలింగ్ రోజు వారికి కేటాయించిన బూత్‌లకు రప్పించేందుకు పార్టీలు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తున్నాయి. దానికితోడు గత నెల రోజులుగా పలు సందర్భాలలో పలు రకాలుగా ప్రయోజనాలందించిన పార్టీలు చేయించుకున్న ప్రమాణాలు కూడా ఓటింగ్ శాతం పెరిగేందుకు ఎంతో కొంత కారణమవుతాయి. ఈక్రమంలో 80 శాతానికిపైగా ఓటింగ్ నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంటే కాస్త అటు ఇటుగా సుమారు 1 లక్షా 90లకుపై చిలుకు ఓట్లు పోలయ్యే అవకాశం వుంది. ఈక్రమంలో ఎటూ తేల్చని తటస్థ ఓటర్లు గనక అంచనాలకు అనుగుణంగా 10 శాతం వుంటే.. అది కచ్చితంగా మునుగోడు ఫలితాన్ని తేల్చే అంకెనే అవుతుంది. ఈమేరకు అంచనాలు వేసుకుంటున్న టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతలు తమతమ వ్యూహాలను చివరి రోజుల్లో మార్చుకునే అవకాశాలున్నాయి. మూడు పార్టీలు ప్రధానంగా పోటీ పడుతున్న ఉపఎన్నికల్లో ఎవరు గెలిచిన వారి మెజారిటీ పదివేలకు లోపే అన్న అంచనాలు కూడా వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో కూడా ఈ పది శాతం తటస్థ ఓటర్ల నిర్ణయం కీలకంగా కనిపిస్తోంది. తటస్థుల ఓట్లు ఎవరి పుట్టి ముంచుతాయోనని మూడు పార్టీల నాయకులు మదనపడుతున్నారు. గుంభనంగా వ్యవహరిస్తున్న తటస్థులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రత్యేక కార్యచరణను అమలు చేస్తున్నట్లు తాజాగా తెలుస్తోంది. ప్రత్యేక పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకునేందుకు మునుగోడు ఓటరు కూడా తెలివిగా వ్యవహరిస్తున్నాడు. దీనికి తోడు నియోజకవర్గంలో సుమారు లక్షా 25 వేల మంది 40 ఏళ్ళకు లోబడిన ఓటర్లున్నారు. వీరిని ప్రసన్నం చేసుకునేందుకు పలు అంశాలను బీజేపీ, టీఆర్ఎస్ అభ్యర్థులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక వ్యూహంతో ముందుకెళు తున్నారు.



## క్షీణించిన శరద్ పవార్ ఆరోగ్యం

- బీచ్ క్రాండి ఆస్పత్రిలో చేరిక

**ముంబై,అక్టోబర్31(ప్రజామంటలు):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీఅధినేత శరద్ పవార్ ఆరోగ్యం క్షీణించడంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరారు. మూడు రోజుల పాటు ఆయన అక్కడే చికిత్స తీసుకుని నవంబర్ మూడున ఇంటికి చేరుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. నవంబర్ 4-,5 తేదీలలో షిరిడీలో జరిగే పార్టీ శిబిరాల్లో ఆయన పాల్గొంటారని వెల్లడించాయి. ఆ తరువాత నవంబర్ 8న నాందేడ్ మీదుగా మహారాష్ట్రలోకి ప్రవేశించనున్న కాంగ్రెస్ భారత్ జోడో యాత్రలో పాల్గొంటారని తెలిపింది. అయితే పవార్ ఏ సమస్యతో ఆస్పత్రిలో చేరారన్నది మాత్రం వెల్లడించలేదు. 81 ఏళ్ల శరద్ పవార్ కు ఇప్పటికే మూడు సర్జరీలు జరిగాయి.

## మునుగోడు డ్యూటీ పోలీసులకు ఇంత అవమానమా?

- కనీసం మంచి తిండయినా పెట్టరా: బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,అక్టోబర్31(ప్రజామంటలు):** ఐపిఎస్ మాజీ అధికారి,బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తనదైన శైలిలో సెటైరికల్ ట్వీట్ చేశారు.



మునుగోడు ఉపఎన్నిక బందోబస్తులో పోలీసుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆయన ట్వీట్ చేశారు. బందోబస్తులో ఉన్న వేల మంది పోలీసులు అరకొర సౌకర్యాలతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చలికి వణుకుతూ.. నాసిరకం తిండి తింటూ విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలీసులంటే రాజకీయ పార్టీల నాయకులకు అలుసా అని ఆయన అన్నారు. 15 రోజులుగా విధుల్లో ఉన్న వీళ్లకు కనీసం.. తిండి ఇవ్వడానికి కూడా కేసీఆర్ సర్కార్ దగ్గర డబ్బు లేదా అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అంతకుముందు కూడా మునుగోడులో ఓటర్లను మభ్య పెట్టడానికి.. మందు, డబ్బులు పంచుతున్నారని కేసీఆర్‌పై మండి పడ్డారు. పోలీసులను చూస్తే తనకు బాధేస్తుందని అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

### ఇద్దరు మావోల హతం

**రాయ్‌పూర్,అక్టోబర్31(ప్రజామంటలు):** ఛత్తీస్‌గఢ్‌లో మావోలు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోలు హతమయ్యారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులు ధ్రువీక



రించారు. కాంకేర్ జిల్లాలోని సిక్సోడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కద్మే శివారు అటవీ ప్రాంతంలో సోమవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. జిల్లా రిజర్వ్ గార్డ్, సరిహద్దు భద్రతా దళం ప్రత్యేక బృందాలు ఆపరేషన్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహి స్తుండగా ఎదురుకాల్పులు జరిగాయని అధికారులు చెప్పారు. కొందరు మావోయిస్టులు డీజీఆర్ పెట్రోలింగ్ బృందంపై కాల్పులు జరిపారని అధికారులు పేర్కొ న్నారు. కాల్పుల అనంతరం సంఘటనా స్థలంలో ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుల వివరాలు తెలియరాలేదని, సమీప ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు వివరించారు.

## అదుపులోనే కరోనా వైరస్

### కొత్తగా 1,326 కొత్త కేసులు నమోదు

**న్యూఢిల్లీ,అక్టోబర్31(ప్రజామంటలు):** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి అదుపులోనే ఉందని కేంద్రం తెలిపింది. తాజాగా కొత్త కేసులు రెండు వేలకు దిగువనే నమోదయ్యాయి. గత 24 గంటల్లో 83,167 నిర్ధారణ పరీక్షలు చేయగా.. 1,326 కొత్త కేసులు నమోదైనట్లు



కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 4,46,53,592కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే 1,723 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. ప్రస్తుతం దేశంలో 17,912 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో కరోనా కారణంగా ఎనిమిది మంది మృతి చెందగా.. మొత్తం మరణాల సంఖ్య 5,29,024కి చేరినట్లు వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇక మొత్తం కేసుల్లో 0.04 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని, రికవరీ రేటు 98. 78శాతం, మరణాలు 1.18 శాతంగా ఉన్నాయని తెలిపింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 219.63 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది.

## జాతీయ "కళారత్న" అవార్డుకు ప్రభు ఎంపిక

**జమ్మికుంట అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జమ్మికుంటకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, డప్పు కళాకారుడు అంబాల ప్రభు (ప్రభాకర్) బహుజన సాహిత్య అకాడమీ ప్రదానం చేసే "కళారత్న" జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు అకాడమీ




జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ సోమవారం తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపిక పత్రాన్ని ప్రముఖ సినీ దర్శకులు ప్రేమ్ రాజ్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభు అంబేద్కర్ భావజాలంలో చురుకుగా పాల్గొంటూ దళిత, బహుజనుల అభ్యున్నతి కోసం కృషి చేశాడని అన్నారు.

## జిఎస్‌టి తక్షణమే రద్దు చేయాలని పోస్ట్ కార్డ్స్

**గొల్లపల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** రాఘవపట్నం గ్రామంలో ప్రధాన మంత్రి మోడీ చేనేత రంగంపై 5 శాతం జిఎస్‌టి విధించడం పై నిరసిస్తూ మోడీ కి పోస్ట్



కార్డ్ ద్వారా చేనేత రంగంపై 5 శాతం జిఎస్‌టి తక్షణమే రద్దు చేయాలని పోస్ట్ కార్డ్ ద్వారా తెలియజేయడం ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వెంగలదాస్ మల్లేశం ఆద్వర్యమ్ లో నిర్వహించారు. అథితులుగా చెందోలి సర్పంచ్ అలిశెట్టి రవిందర్, చౌటపల్లి తిరుపతి, రాఘవపట్నం ఉప సర్పంచ్ వోడ్నాల అంజయ్య, ప్రధాన కార్యదర్శి అంకం గణేష్, చేనేత కార్మికులు అంకం రాందాస్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

### రేడియో వ్యాఖ్యాతలను

## జర్నలిస్టులుగా గుర్తించాలి

**హన్మకొండ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** సోమవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్ 143 గ్రేటర్ వరంగల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ రేడియో జర్నలిస్ట్



అసోసియేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో లో పనిచేస్తున్న 60 మంది వ్యాఖ్యాతలను జర్నలిస్ట్ గా పరిగణించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మోటె చిరంజీవి మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పనిచేస్తున్నటువంటి రేడియో వ్యాఖ్యాతలను జర్నలిస్ట్ గా పరిగణించాలని జర్నలిస్ట్ ల మాదిరిగా సభ్యత్వము,ఇతర ఆర్థిక సంక్షేమ పథకాలను వర్తించేలా చూడాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి హర్షం సదానందం, గౌరవ అధ్యక్షుడు మొగిలిచర్ల జనార్ధన్, గౌరవ సలహాదారు డాక్టర్ ఎల్లయ్య పసుల, ఉపాధ్యక్షులు గాదే శ్యాం, ప్రచార కార్యదర్శి సందేల కిషోర్,కమిటీ సభ్యులు సతీష్, భాగ్యలక్ష్మి , మమత, వాణి, సంధ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బుడగజంగాల కాలనీలో పేకాట రాయుళ్ల అరెస్ట్

### రూ. 16,420 నగదు స్వాధీనం

**జనగామ జిల్లా అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఘన్పూర్ స్టేషన్ పరిధి లో బుడగ జంగాల కాలనీ వార్డ్ నెం.1లో పేకాట ఆడుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడుల్లో 7 గురు నిందితులను అరెస్ట్ చేసి రూ 16,420/-, మొబైల్ ఫోన్లు 7 మరియు ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. దాడి పూర్తయిన తర్వాత స్వాధీనం చేసుకున్న సొత్తుతో పాటు పట్టుబడిన నిందితులను తదుపరి చర్యల కోసం స్టేషన్ ఘన్పూర్ పోలీసులకు అప్పగించారు.

## విజ్ఞాన విహార యాత్ర కు వెళ్లిన కిమ్స్ డిగ్రీ , పిజి కళాశాల విద్యార్థులు

**కరీంనగర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** హైదరాబాద్, బ్రహ్మణపల్లి లోని ఓషోన్ డాల్ఫిన్ ఫుడ్స్ ఇండస్ట్రీస్ ని సందర్శించిన కిమ్స్ కళాశాల విద్యార్థులు, కలశాల




నుండి 50 మంది విద్యార్థులు ఇండస్ట్రీ కి వెళ్లి అక్కడ చాక్లెట్లు తయారీ విధానం మరియు వాటికి కావలిసిన పదార్థాలు మరియు మెషినరీ ఆపరేటింగ్ విధానం గురించి ప్రత్యక్షంగా చూడడం జరిగింది. ఈ సందర్భంగా కిమ్స్ విద్యా సంస్థల వైస్ ,చైర్మన్ పేర్యాల సాకేత్ రామా రావు మాట్లాడుతూ.... విజ్ఞాన విహార యాత్రలు సందర్శించడం విద్యార్థులకు ఎంతో మేలు అని, సబ్జెక్ట్ కు సంబంధించిన విషయాలు, ప్రత్యేకంగా చూడడం వలన విద్యార్థులకు తొందరగా అవగాహన వస్తుంది అని మరియు రాబోయే రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయన తెలిపారు. కాగా ఈ యాత్ర లో కళాశాల ప్రిన్సిపాల్ అర్జున్ రావు మరియు అధ్యాపకులు మహేష్, ప్రణవి, ప్రణయ మరియు విద్యార్థులు ఉన్నారు.

# బిసిలు గెలవాలంటే ఏం చేయాలి?

బీసీలు ఎన్నికల్లో నిలబడితే ప్రజలకు అంతదాకా ఏంచేసిండో, ఇకముందు ఏంచేస్తడో చెప్పాలి. తన భవిష్యత్ ప్రణాళిక వివరంగా చెప్పాలి. ప్రజలను కలిసి మెప్పించాలె. బీసీ పేరు చెప్పి బీసీగా తనకే ఎందుకు ఓటేయాలో దానివల్ల బీసీ ఓటర్లకు. ఏమేం ప్రయోజనాలో ఎన్నికల ప్రణాళిక రాయాలె. ప్రచారం చేయాలె. బీసీ రచయితలు కళాకారులు , జర్నలిస్టులు, బీసీ ఇతర ప్రాంతాల నాయకులతో మీటింగులు పెట్టాలి. బీసీ దూందాం ప్రదర్శనలు పెట్టాలి. మేం బీసీలం మేం బీసీలనే ఎన్నుకుంటాం అనే స్టిక్కర్లను ఇంటింటికి ఇంటివాల్ల అనుమతితో. అతికియ్యాలె. బీసీల జనాభా లెక్కలు తీయని మీకు ఓటెందుకేయాలె? అని ప్రశ్నిస్తూ కరపత్రాలు పోస్టర్లు వేయాలి. ఇంటింటికి కలువాలె. మహాత్మా జ్యోతిబా ఫూలే సావిత్రిబాయి ఫూలే , అంబేద్కర్ , భారత రాజ్యాంగం గురించిన చిన్నపుస్తకాలు ఒక్కొక్కటి 32 పేజీలు మించకుండ అచ్చేసి ఒక నియోజకవర్గం లో 75 వేల కాపీలు పంచాలె. వాటికి ఇంటికి వంద చందా అడిగి తీసుకోవాలి. మీ పిల్లలు ఏంచదువుతున్నరని తెలుసుకోవాలె. బీసీ రెసిడెన్షియల్ స్కూలు కాలేజీల చేర్పించే బాద్యతనాది అని వివరాలు రాసుకోవాలి. డబుల్ బెడ్రూం, ఆసరా పథకం, కులవృత్తులకు లక్షదాక బ్యాంకు లోన్లుఇప్పిస్తా అని పేర్లు రాసుకోవాలి. అవి తర్వాత ప్రభుత్వం తరపున సగం మాఫీ చేపిస్త అని హామీ ఇవ్వాలి. పంద్రాగస్టు నాడు స్వాతంత్ర్యం వచ్చింది గనుక ఆరోజు ఇంట్లో పండుగ చేసుకోవాలి. ఇంటోల్లందరికి ఇరవై ఐదు గజాల చేనేత బట్టలు ఉచితంగా ఇప్పిస్తా ఆ స్కీమ్ తెస్త అని చెప్పాలి. వడ్లోల్లకు హైబ్రిడ్ టేకు చెట్లు పెంచుకునుటానికి వంద ఎకరాలు అడవి/ బంజరు కెటాయిస్తమని హామీ ఇవ్వాలి. కులానికి ఐదారుమందికి అర్హతననుసరించి ఉద్యోగాలు కలిపిస్తాం అని చెప్పాలి. నా నియోజక వర్గం లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్త. చెరువుల్లో జెల్ది పెరిగే పెద్ద చాపలు పెంచే స్కీమ్ పెడుత. రజకులకు వాషింగ్ మిషిన్లతో దోబీ పార్కు ఏర్పాటు చేస్త. నా నియోజక వర్గం నుండి వలసపోయో వాల్లకు ఐడీ కార్డు ఇస్త. ఎక్కడున్నరో ఎట్లున్నరో ఆపదకు సంపదకు నెలకోసారి తెలుసుకుని రికార్డు రాయిస్త. ఎవరు ఎట్ల చని పోయినా 18 ఏండ్లుదాటి అరవై ఏండ్ల లోపు వారికి ఆరు లక్షల ఆర్థిక సాయం చేసి అది ఉపాధి కల్పనకు ఉపయోగ పడేట్టు చూస్త. దానికి అదనంగా పది లక్షల లోన్ ఇప్పిస్త. అందుకు 50 వేల కోట్ల రూపాయల మూల ధనంతో బీసీ బ్యాంకు ఏర్పాటు చేస్త . ఇంటికి వెయ్యి రూపాయలు / లేదా ఒక నెల ఆసరా పైసలు అందరి దగ్గర వసూలు చేసి నియోజక వర్గంలో ఐదువందల పడకల ఉచిత వైద్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేస్త. ఇంటికి రోజుకు కనీసం 500 లీటర్ల నల్ల నీల్లు ఇస్త. యాడాదికి ఒకసారి 26 జనవరి పండుగకు ఒక గ్యాస్ సిలిండర్ నిండ గ్యాస్ ఉచితంగా ఇప్పిస్త. సావిత్రి బాయి ఫూలే జయంతి సందర్భం జనవరి మూడో తేదీన ఆడ పిల్లందరికి ఒక డ్రెస్ రెండు పెన్నులు ఇరవై నోటు బుక్కులు పది మంచి. పుస్తకాలు ఇప్పిస్త. పెద్దవారికి ప్రతి చెబ్బీస్ జనవరి న భారత రాజ్యాంగం సులభంగా అర్థ మయ్యే ప్రతి ఇప్పిస్త. సంవత్సరానికి రెండు సార్ల నియోజక వర్గంలో జాబ్ మేలా లోన్ మేలా ఏర్పాటు చేస్త. ఇల్లలో చేసే పని మనుషులకు , ఆటోడ్రైవర్లకు కూరగాయలు అమ్మేవారికి ఐడీ కార్డులు ఇస్త. పని చేసే అందరికి మన నియోజక వర్గంలో ప్రావిడెంటు ఖాతా ఏర్పాటు చేపిస్త. ప్రతి ఊరిలో పోలీసు స్టేషన్‌కు కౌన్సిలింగ్ సలహా దారులుగా ఐదుగురిని నియమిస్త. ఆదర్శ గ్రామం వరంగల్ గంగదేవిపల్లె కు తీసుక పోయి చూపించి ప్రతి పల్లె అట్ల ఎదగడానికి కృషి చేస్త. పంటలు , పాలు, కూరగాయల ఉత్పత్తులకు మంచి మార్కెట్లు ఏర్పాటు చేస్త . పది కిలో మీటర్ల లోపే డిగ్రీ కాలేజీ అందుబాటులో కి తెస్త. ఇంకా దూరం ఉంటే వారికి వందరూపాయలకే బస్సు పాస్ ఏర్పాటు చేస్త . హాస్టల్ ఏర్పాటు చేస్త. ఇంటింటికి సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేయిస్త. మూడు వందల యూనిట్లు కరెంటు ఫ్రీ చేస్త. రెండో పంట ఆరుతడి వ్యాపార పంటలతో అధిక లాభం వచ్చేట్టు చూస్త. ఇంటింటికి కనీసం పది వనరాజ గిరిరాజ కోల్లు పెంచుకునేట్టు చూస్త. ప్రతి పల్లెలో కనీసం ఒకటైన 40 ఫీట్ల రోడ్ ఏర్పాటు చేస్త. అది వీలుకాకపోతే 60 ఫీట్ల బైపాస్ రోడ్ వేయించి కొత్త ఊరు డెవలప్ చేస్త. వారానికి ఒకసారి ఇంటికి వచ్చి అందరి ఆరోగ్యం గురించి తెలుసుకునే ఏర్పాటు చేస్త. పేదలకు కులాంతర వివాహాలు చేసుకునే వారికి సామూహిక వివాహాలు ఉచితంగా చేపిస్త. తులంమేరకు బంగారు మంగళ సూత్రం ఉంగరాలు ఉచితంగా ఇచ్చి పెళ్లిని రిజిస్టర్ చేయిస్త. గల్ఫ్ కు పోయినవారికి పోయేవారికి రిజిస్టర్ పెట్టి వారి కుటుంబాలకు ప్రత్యేక పథకాలు, వారి డబ్బుకు అధిక వడ్డీ వారికి మంచి హౌజింగ్ బోర్డుతో ఆధునిక సదుపాయాలతో ఇండ్లు, ఇక్కడ బతకడానికి వ్యాపార పారిశ్రామిక , మార్కెట్ రంగాల్లో శిక్షణ ఏర్పాటు చేస్త. ఇలా బీసీలు ఇల్లిల్లు తిరిగి సముదాయించాలి. ఎలక్షన్లకు రెండేల్ల ముందునుండి ప్రచారం చేయాలి. పోటీ చేయదల్చుకున్న వాళ్ళు గ్రామానికి కనీసం పది మందిని ఎన్నిక చేసుకొని వారి వివరాలు రిజిస్టర్ రాయాలి. వారి కృషి నమోదు చేయాలి. దానిననుసరించి వారిని సర్పంచ్. మెంబర్స్, యంపిటీసీ, జెడ్పీటీసీ, యంపీపీకి ప్రమోట్ చేయాలి. అలా ఒక నియోజకవర్గంలో 120 గ్రామాలుంటే 1200 బీసీ కార్యకర్తలను తయారు చేసుకోవాలి. ప్రతి ఊరిలో ప్రతి బీసీ కులంలో కనీస ముగ్గురునైనా పేరు [illegible] పలకరించగలగాలి. ఇలా ప్రజల మధ్య పని చేస్తే బీసీలు తప్పక గెలుస్తారు. తక్కువ ఖర్చుతో గెలుస్తారు. ఎన్నికల సమయంలో ఏంచేయాలో మరోసారి చెప్త. ఇవేవీ చేయకుండా గెలవాలనుకుంటే ఇతరులకు బీసీనాయకుల మధ్య తేడా ఏముంటుంది? కనక డబ్బు పెట్టి వారే గెలుస్తారు. కనక నూతన ప్రణాళికలతో బీసీలు ముందుకు సాగాలి గెలవాలి. కూజా కొంగ, నక్క పల్లెం పాయసం కథ తెలుసుకదా! కూజా పాయసం నక్క తాగ లేదు . పల్లెంలో పాయసం కొంగ తాగలేదు. ఇట్లా అగ్రకులాలు చౌరలేనివి రూపొందించుకుని మన పాయసం మనమే తాగాలి. ఎదగాలి. గెలవాలి?



ఇలా ప్రజలను కలవాలి. వారి ఆశలు అవసరాలు తెలుసుకోవాలి. ఒకమాట బాగా గుర్తుంచుకోండి! పాలకులుగా ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని కుంటున్న బీసీల్లారా! మహిళల్లారా! యువకుల్లారా!

మీరు నిన్నటిదాకా ఉన్నభావాల్లోనే , అదే విధానం ఆచరణలోనే ఉంటే మీరు నిన్న ఉన్నట్టే ఇవాళ ఉంటారు రేపు ఉంటారు. మీరు ఇప్పుడున్న స్థితి నుంచి ఎదగడం సాధ్యం కాదు. మీరు ఎదగాలి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచనలు జీవితం అద్యయనం చేయండి . భారత రాజ్యాంగాన్ని విశ్లేషణ వ్యాఖానాలతో అధ్యయనం చేయండి. బీసీ రిజర్వేషన్లు ప్రతి పాదించిన బి పి మండల్ కమిషన్ నివేదికను అధ్యయనం చేయండి. మీ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి కులంలో పదిమందితో కమిటీని వేయండి. అన్ని కుల కమిటీలకు మూడు నెలలకోసారి బీసీల చరిత్ర రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ ఇంజనీరింగ్, నినాదాలు, ఆయా ఉద్యోగుల , కూలీల , కార్మికుల సంఘాలను కలవండి వారిలో మీ తరపున కమిటీని వేయండి. మీ నిర్మాణం అందరికి తెలియనీయ వద్దు. . ఎక్కువ నిర్మాణం, అతి తక్కువ ప్రచారం పద్దతిలో నడవండి. ఊరేగింపులు వద్దు. . ధర్నాలు వద్దు. సమాచార హక్కు చట్టం కింద అన్ని విషయాలు తెలుసుకొండి. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు రాత పూర్వకంగా దరఖాస్తు చేయండి. సిటిజన్ చార్టర్ ప్రకారంవాటిని ఫాలో అప్ చేయండి. వార్తల్లోకి ఎక్కువ రావద్దు. పత్రికా ప్రకటన లు ఇవ్వకండి. మీ పనులే వార్తలు కావాలి. వార్తలు రాకపోతేనే మంచిది. సభలు సదస్సులు పెట్టండి. బీసీ శిక్షణా తరగతులు ప్రతి మూడు నెలలకు మూడురోజులు నిర్వహించండి. విరాళాల కు పీడించకండి. బెదిరించకండి. బ్లాక్ మేల్ చేయకండి. ఉద్యోగులు , టీచర్లు, వంటివారిని విరాళాలు అడగకండి! స్వయంగా ఇచ్చే స్ఫూర్తి కలిగించండి. ప్రసంగంలో ప్రతి వాక్యం మంచి విశ్లేషణ ఉండాలి. అందుకు పుస్తకాలు కొనండి చదవండి. జ్యోతిరావు ఫూలే అంబేద్కర్ పెరియార్, లోహియా కాన్సీరాం రచనలు చదవండి. ప్రజల్లో నిరంతరం కలిసి పని చేయాలి.

**బి.ఎస్. రాములు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్**

# ఇందిర గాంధీ 38వ వర్ధంతి

### ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్స్ పంపిణి

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మాజీ ప్రధాని



ఇందిర గాంధీ 38వ వర్ధంతి సందర్భంగా జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద పాలు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి మెంబర్ జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపన్యాసంలో ముఖ్యంగా ఖంగుమని మోగే కంఠస్వరం, సామాన్యులలో కలసిపోయే ఆమె స్వభావం అందరినీ ఆకట్టుకునేవని, ఇది గమనించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆమెను 1959 ఫిబ్రవరి 2 న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారని, భారతదేశం మొట్టమొదటి మహిళ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా నిర్వహించారని, గాంధి సూత్రాలని అనుసరించి సామాన్యులకు అర్ధమయ్యే రీతిలో పేదప్రజాల కోసం 20 సూత్రాల పథకం రూపొందించి వెట్టిచాకిరి చట్ట విరుద్ధమని ప్రకటించి గరీబీ హటావో అనే నినాదం దేశంలో పేదరిక నిర్మూలన కోసం దీర్ఘకాలిక ఫథకాలు ప్రవేశపెట్టి దేశంలో పేదరికం తగ్గడానికి ముఖ్య కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్ జనగామ పట్టణ నాయకులు జాఫర్, షరీఫ్, మొర్తల ప్రభాకర్, సుల్తాన్, గోవింద రెడ్డి, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యండి ఫయాజ్, జయ మల్లేశ్, మహేశ్వరం శ్రీనివాస్ తాటి కనుకస్వామి చింతకింది నరేష్ శ్రీనివాస్ కొండ శ్రీనివాస్, సౌడ మహేష్, మదురు రాజు పులిగిల్ల శివ యాదవ్, బెజడి హరీష్, కసాని విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కంచే చేను మేస్తే ?

### హర హర అని విలపిస్తున్న హరితహారం చెట్లు

**సైదాపూర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండల్, రాముల పల్లె గొడిశాల వెళ్ళు రహదారిలో రోడ్డుకు ఇరువైపులా పల్లె పల్లెల్లో పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో



హరితహారం మొక్కలను దారికి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది, హరితహారం మొక్కలను సంరక్షించే బాధ్యత, గ్రామపంచాయతీ సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలకు నీరు పోయడం, కంచె కట్టడం, మొక్కలు పెరిగే వరకు బాధ్యతగా వ్యవహరించాలి, కానీ రైతే రాజు, రైతే దేశానికి వెన్నుముక, అన్న నినాదాన్ని పక్కనపెట్టి, భూ యజమాని తన వ్యవసాయ భూమిలో నీ కలుపును మొత్తం హరితహారం మొక్కలపై వేసి అగ్నికి ఆహుతి చేశారు. ఇలా అయితే హరితహారం కార్యక్రమంలో పల్లె పల్లెల్లో పచ్చదనం, మొక్కల పెంపకం ఏమో కానీ, మొక్కలని హరించడం మాత్రం జరుగుతుందేమోనని, దారిన పోయే ప్రయాణికులు, గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### నాగమల్ల పున్నంచందర్‌కు

## 'శతాధిక కవి సమ్మేళన సన్మానం'


**భీమదేవరపల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మండలంలోని మాణిక్యపూర్ గ్రామానికి చెందిన జంతుశాస్త్ర అధ్యాపకుడు పున్నం చందర్ కు అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కళావేదిక ఆధ్వర్యంలో కవి సమ్మేళనంలో



సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళావేదిక అధ్యక్షులు కత్తికొండ ప్రతాప్, నేతాజీ, రమావతిల ఆధ్వర్యంలో యాదగిరి నరసింహస్వామి పద్మశాలి భవన్ లో సన్మానించారు. పున్నం చందర్ హుజరాబాద్ లోని ప్రభుత్వ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. తెలుగు భాష మీద అభిమానంతో ఆయన శతక పద్యాలు, కైతికాలు, నయా జమానా, రెండు వందలకు పైగా వచన కవితలు, తెలుగు గజల్స్ రాశారు. అంతేకాకుండా సగటు మనిషి అనే అంశంతో పాటు, బతుకు జట్కాబండి అనే శీర్షిక వచన కవితలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా పున్నమ్ చందర్ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞాన జీవనంలో తెలుగు భాష కనుమరుగు కాకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహితులు, అనపురం శ్రీనివాస్, గ్రామస్తులందరూ అభినందనలు తెలిపారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి, నివాళులు

**మెట్ పల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఇందిరా గాంధీ వర్ధంతి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పట్టణ



అధ్యక్షులు జెట్టి లింగం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ సేవలు పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తిగా పేదల కోసం ఎన్నో మంచి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, అందే మారుతి, జెట్టి లక్ష్మణ్ , పొట్ట ప్రేముఖిం, సఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### తెదేపా నూతన గ్రామకమిటీ ఎన్నిక

**తరిగొప్పుల అక్టోబరు 31 (ప్రజామంటలు):** అక్కరాజుపల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఇంచార్జి రామిని హరీష్ పాల్గొని జేండా ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి ఒగ్గు రాజు బాలనర్సు, తాళ్లపెల్లి రాజు, నూతన గ్రామకమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గాలి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బస్స రాజయ్య, అంకం మధు, ప్రధాన కార్యదర్శిలుగా జొన్నగోని రాజు, అనూప్, కోశాధికారిగా భోగం చిరంజీవి, భకరపు కుమారస్వామి ని ఎన్నుకున్నారు.



### నవంబర్ 4వ వరి ధాన్యం
## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చిగురుమామిడి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో సింగిల్ విండో, ఐకెపి, డిసిఎంఎస్ ఆధ్వర్యములో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను నవంబర్ 4వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సింగిల్ విండో ఛైర్మెన్ జంగ రమణారెడ్డి తెలిపారు. హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు (20) ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ ధాన్యానికి రు. 2060, మరియు బి గ్రేడ్ ధాన్యానికి రు. 2040 ప్రకటించడం జరిగింది. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందగలరని, రైతులందరు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



### అంతిమ యాత్రలో పాల్గొన్న
### వినోద్ కుమార్, గంగుల కమలాకర్

**కరీంనగర్ అల్తోబర్ 31 (ప్రజామంటలు):** చేగుర్తి గ్రామంలో ప్యాక్స్ చైర్మన్ బల్మూరి ఆనంద్ రావు భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి రాష్ట్ర



ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ నివాళులు అర్పించారు. ఆనంద్ రావు అంతిమ యాత్రలో వినోద్ కుమార్, గంగుల కమలాకర్ పాల్గొన్నారు. దగ్గర ఉండి దహన సంస్కారాలు పూర్తి అయ్యే వరకు వినోద్ కుమార్ అక్కడే ఉన్నారు. ఆనంద్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### పోలీసుల ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు


**జనగామ జిల్లా అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఎన్. ఎం.ఆర్. గార్డెన్స్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జనగామ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు



నిర్వహించారు. ఈ రక్త శిబిరం లో డీసీసీ సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం వల్ల, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఎంతో మేలు అని అన్నారు.

### ఘనంగా సర్దార్
### వల్లభాయ్ పటేల్ జయంతి

**కాగజ్ నగర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు కలికోట రమణయ్య కార్యాలయం



వద్ద, పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి సేవలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని పొగిడారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్త సత్యనారాయణగారు, ఉద్యమ నాయకులు కలికోట రమణయ్య, ఎల్లా గౌడ్, పి.దేవయ్య, లక్ష్మి నారాయణ గౌడ్,నాగయ్య మరియు కర్ల నానయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కొమ్మూరి పిలుపు

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మాజీ ఎమ్మెల్యే, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఉక్కు మనిషి స్వర్గీయ ఇందిరా గాంధీకే దక్కుతుందని, ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని, అనేక సవాళ్లను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో ఉక్కుమనిషిగా పేరు గడించారని, గ్రామీణ ప్రాంత ప్రజలకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కొరకు బ్యాంకులను జాతీయం చేసి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ప్రజలకు అందుబాటులోకి తెస్తే నేటి పాలకులు స్వార్థ బుద్ధితో బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేసి బ్యాంకులను కుదింపు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆనాటి ఇందిరమ్మ కలలను నేటి ఎన్డీఏ పాలకులు అస్థ వ్యస్తం చేస్తూ ప్రజాస్వామ్య పాలనకు చరమగీతం పాడుతున్నారని, నేటి పాలకులు ఒంటెద్దు పోకడలను ఎండగడుతూ దేశంలో రోజురోజుకు పెరుగుతున్న మత ఛాందసవాదుల అరాచకాలను తిప్పి కొట్టాలని మన యువ నాయకులు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేస్తున్న భారత్ జూడయాత్రలకు అపూర్వ స్పందన వస్తుందని అన్నారు .జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర సాగిస్తున్నారని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి మన రాహుల్ గాంధీ నాయనమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ తీవ్రవాదుల చేతుల్లో హతమైన ఎలాంటి అధురు బెదురు లేకుండా తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించేందుకే పాదయాత్ర చేస్తున్నారని, భారత్ జూడయాత్రలో భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆకుల వేణుగోపాల్, ఆలేటి సిద్ధిరాములు, బొట్ల నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి గాదె మోహన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ జిల్లెల్ల సిద్ధారెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగోని బాలకిషన్, లింగాల నర్సిరెడ్డి, హన్మంతపూర్ మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్,



మోహన్ రెడ్డి, బోరెల్లి సిద్దులు, 11వ వార్డు నాయకులు నోముల రాజు, దూడల పర్శ రాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, గంధమల్ల కమలాకర్, హరీష్ చీటకోయిల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 38 వ వర్ధంతిని పురస్కరించుకుని సికింద్రాబాద్ మోండా మార్కెట్ ప్రాంతములో వున్న ఆమె విగ్రహము వద్ద జరిగిన కార్యక్రమములో మాజీ మంత్రి మర్రి జాతీయికరణ, రాజ అభరనాలన రద్దు , ఇరువై సూత్రల కార్యక్రమములు ఆమెకు ప్రజలలో మంచి పేరును తెచ్చాయని గుర్తు చేశారు. కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్ , అయూబ్ ఖాన్, బ్లాక్ అధ్యక్షులు షేక్ గౌస్ , పి.




శశిధర్ రెడ్డి పాల్గొని ముందుగా అక్కడ వున్న ఇందిరా గాంధీ గారి విగ్రహమునకు పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. న్యూ బోయిగూడ ఫ్లోరా హోటల్ వద్ద, ఉప్పలమ్మ దేవాలయము వద్ద కూడా జరుగిన కార్యక్రమములలో మర్రి శశిధర్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరా గాంధీ దేశానికి ఎనలేని సేవలను చేసారని ముఖ్యంగా "గరీబి" హటావ్ కార్యక్రమము ద్వారా పేద ప్రజలకు దగ్గరైనారని , బ్యాంకుల నరేందర్ , డివిజన్ అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, దయానంద్ రావు, నాయకులు నర్సింగ్ రావు, వీరా స్వామి, జి. కె మూర్తి, సి.పి శంకర్, కిరీట , వికాస్ , కె.నరేష్ , మల్లికార్జున్, పార్శి మహేష్, చంద్రపాల్ రెడ్డి, మాంచాల గోపి, వేద్ ప్రకాష్ యాదవ్, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్, సనత్ వాళ్ళ వంశీ, యం. జగదీష్, వెంకట్ రాజు, రాజేందర్, శ్రీనివాస్ ముదిరాజ్, యూసఫ్, నజీర్, అడ్డు, కృష్ణ కుమార్, దేవేందర్, లక్ష్మణ్ రావు , శ్యామ్ రావు, నగేష్ రెడ్డి, విలాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజులుగా బస్తీ దవాఖానలో కరెంట్ కట్

- బిల్లు చెల్లించని అధికారులు
- నిలిచిపోయిన టెలిమెడిసన్ సేవలు
- వైద్య పరీక్షలకు ఇబ్బందులు

**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ లోని న్యూ బోయిగూడ బస్తీ దవాఖాన కు విద్యుత్ శాఖాధికారులు కరెంట్ సరఫరాను కట్ చేయడంతో గత నెల రోజులుగా బస్తీ దవాఖాన చీకటిలో మగ్గుతోంది. ఈ ఏడాది మార్చి నుంచి కరెంట్ బిల్లులు రూ. 6554 లు చెల్లించకపోవడంతో గత నెల రోజుల క్రితం కరెంట్ సిబ్బంది బస్తీ దవాఖానకు కరెంట్ సరఫరాను కట్ చేశారు. దాంతో బస్తీ దవాఖానలో టెలిమెడిసన్ సేవలతో నిలిచిపోయాయి. అలాగే ప్రింటర్, ఫ్యాన్లు పనిచేయడం లేదు. ఇక పలు వైద్య పరీక్షలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయమై బస్తీ దవాఖాన వైద్యాధికారి డా.సౌజన్య ను వెలుగు ప్రశ్నించగా గత మార్చి నెల ముందు తాను సొంత డబ్బులతో రూ 2వేల కరెంట్ బిల్లును చెల్లించడం జరిగిందని, మార్చి నుంచి ప్రభుత్వం నుంచి బిల్లు డబ్బులు రాకపోవడంతో కరెంట్ బిల్లు చెల్లించలేదన్నారు. ఇటీవలే జాయింట్ అకౌంట్ ఓపెన్ చేశారని, అకౌంట్ లోకి డబ్బులు రాగానే కరెంట్ బిల్లు చెల్లిస్తామన్నారు.

**ప్రభుత్వ ఆసమర్ధత ఇది...**

బస్తీ దవాఖాన గత నెల రోజులుగా చీకటిలో మగ్గడం అన్యాయమని, ఇది కేసీఆర్ సర్కార్ అసమర్ధతకు నిదర్శమని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి విమర్శించారు. మంత్రి తలసాని స్వయంగా ప్రాతినిధ్యం వహిస్తున్న సనత్ నగర్ సెగ్మెంట్ లో పరిస్తితి ఇలా దారుణంగా ఉండటం విచారకరమన్నారు.



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అయూబ్ ఖాన్, బ్లాక్ అధ్యక్షులు షేక్ గౌస్, పి. నరేందర్, డివిజన్ అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, దయానంద్ రావు ఇతర నాయకులు జి. కె మూర్తి, సి.పి శంకర్, కిరీట, వికాస్, కె.నరేష్, మల్లికార్జున్, పార్శి మహేష్, చంద్రపాల్ రెడ్డి, మాంచాల గోపి, వేద్ ప్రకాష్ యాదవ్, బొజ్జ నర్సింగ్ రావు, పార్శి పరమేశ్, సనత్ వాళ్ళ వంశీ పాల్గొన్నారు.

## దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతిరూపం

- ఉక్కు మనిషి "సర్దార్ వల్లభాయి పటేల్"
- మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి

**జగిత్యాల అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఈనాటి అఖండ భారతదేశం ఆనాటి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి. ఈరోజు "ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్" జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యకాయంలో విగ్రహమునకు పూల మాల వేసి నివాళులు అర్పించి జాతీయ ఐక్యత దినోత్సవ ప్రత్జ్ఞి చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి. వారు మాట్లాడుతూ.... భారత దేశంనకు స్వాతంత్రం కోసం పోరాడడమే కాదు స్వాతంత్రం సాధించిన తదుపరి అనేక సంస్థానాలు భారదేశములో కలిపి దేశ ఐక్యత, సమగ్రత కొరకు పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయి పటేల్ అని కొనియాడారు. స్వాతంత్రం వచ్చిన తరువాత భారత దేశమును అఖండ భారతదేశముగా తీర్చిదిద్దిన మహనీయుడు సర్దార్ వల్లభాయి పటేల్ అని ఈరోజును దేశ ఐక్యత దినోత్సవము జరుపుకోవడంతో పాటు వారి స్పూర్తితో ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా మారి దేశ ఐక్యత కోసం కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ముస్కు నారాయణ రెడ్డి, గుర్రం రాము, మెప్మా ఏఓ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ మారుతి, టిఎంసి రజిత మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామము లో సోమవారం రోజున పౌరహక్కుల దినోత్సవం



నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో కుల వివక్షకు సంబందించిన సమస్యల గురించి గ్రామ ప్రజలతో చర్చించినారు. ఇట్టి సమావేశంలో గ్రామ సర్పంచ్ , ఎంపీటీసీ, ఉప సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు తహశీల్దార్ మహేశ్వర్, ఎంపీడీఓ, గిర్దావార్, పంచాయతీ సెక్రటరీ ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

### కొనేరుపల్లిలో పౌర హక్కుల దినోత్సవం
### అవగాహన సదస్సు

**చొప్పదండి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మండలం లోని, కోనేరుపల్లి లో పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు ను రెవెన్యూ శాఖ ద్వారా



నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ చిలుక రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ హక్కులు తెలుసుకోవాలని దళితుల హక్కులకు ఎలాంటి భంగం కలిగించినా చట్టపరమైన చర్యలు చేపట్టి విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంటరానితనాన్ని రూపుమాపాలని, ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపడం చట్టరీత్య నేరమవుతుందని ప్రజలందరూ సమైక్యతతో సోదర భావం కలిగి ఉండాలని తెలిపారు. సర్పంచ్ కోలాపురి తులసమ్మ, మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు కట్టే కోల తార, రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు, వివో నీలిమ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### జాతీయ గీతాలాపనలో
### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్
#### డాక్టరేట్ సాధించిన పండుగ అర్చన

**కరీంనగర్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జాతీయ గీతం సంపూర్ణ జనగణమన గీతాలాపను 75 సార్లు, 7 గంటల పాటు పాడి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు డాక్టరేట్ పొందిన పండగ అర్చన ను సోమవారము



నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరి ప్రసాద్, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు కెమసారం తిరుపతి, కొంతకొండ శ్రావణ్ తదితరులు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ భారతదేశ జాతీయ గీతం యొక్క మహత్యాని ప్రపంచం అంతటా తెలపాలనే ఉద్యేశంతో పండుగ అర్చన ఈ పూర్తిగా నిబంధనలకు లోబడి 75 సార్లు ఐదు చరణలలో జాతీయ గీతం పాడి దేశభక్తి చాటారు. ప్రతి ఒక్కరిలో ఒక జాతీయ భావం ఉండాలని. ప్రతి మనిషిలో జాతీయ భావం రావాలని యువతలో కూడ దేశం కోసం ఎదైనా సాధించాలని దాని కోసం యవత ముందుకు రావలసిన అవసరం ఉందని పండుగ అర్చన ఇంకా గొప్ప గొప్ప అవార్డులు సాధించాలని వారు అన్నారు.

### ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని
### డిపో సూపరింటెండెంట్‌కి ఏబీవీపీ వినతి

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఏబీవీపీ జనగామ ఆధ్వర్యంలో లింగాల ఘణపురం మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ కి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని జనగామ ఆర్టీసీ డిపో



సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో దాదాపు 700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, దానిలో దాదాపు 300 మంది విద్యార్థులు కేవలం బస్సు సౌకర్యం మీద ఆధారపడి పాఠశాలకు వస్తున్నారని, సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేక విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జనగామ వయా లింగాల ఘనపురం మీదుగా జిడికల్ వరకు బస్సు సదుపాయం కల్పించి విద్యార్థుల న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తిక్ వంశీ మధు నరేష్ పాల్గొన్నారు.

## జనగామలో కార్మికుల
# సమస్య పరిష్కారం కోసం ర్యాలీ

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకుడు శ్రమశక్తి మహా మేస్త్రి అవార్డుల గ్రహిత కమల్ల ఐలన్న పిలుపు



మేరకు జనగామ జిల్లాలో కార్మికుల సమస్య కొరకు అన్ని మండలాల నుండి బైక్ ర్యాలీ చేపట్టి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణరంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు వాతాల యాదగిరి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రములో సిద్దిపేట రోడ్డులో పెట్రోల్ బంక్ దగ్గర నుండి కలెక్టరేట్ వరకు 500 మంది బైక్ ర్యాలీగా నిర్వహించారు. ఆ తదుపరి కలెక్టరేట్ లో జిల్లా లేబర్ అధికారి కుమారస్వామికి వినతిపత్రం అందజేసారు. మీ సేవా సభ్యత్వం రద్దు చేయాలని వెల్ఫేర్ బోర్డ్ నుండి బోగస్ కార్డులను రద్దు చేయాలని, మార్చి బడ్జెట్ లో కార్మికులకు 1 లక్ష బైకులు ఇస్తామని ఇవ్వలేదని, 10 లక్షలకు పెంచి వెంటనే అందించాలని, కార్మికులు సాధారణ మరణానికి 6 లక్షలు మరియు ప్రమాదం జరిగి చనిపోతే 15 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, అంగవైకల్యం అయిన కార్మికుడికి 5 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి. అందరి కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ పేర్కొంటు వినతిపత్రం అందజేశారు.

## ఉద్యమ కారుడికి మద్దత్తుగా
# దూదేకుల కులస్తులు

**వీణవంక అక్టోబర్ 31 (ప్రజామంటలు):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మహమ్మద్ అంకూస్ కి అవకాశం కల్పించాలని వీణవంక మండల దూదేకుల సంఘ నాయకులు సోమవారం విలేకరుల సమావేశం



ఏర్పాటు చేసి తెరాస అధిష్టానం కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వీణవంక మండల అధ్యక్షుడు మొహమ్మద్ మహబూబ్ అలీ విలేకరుల తో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం మొదటి నుండి పనిచేసిన ఉద్యమ కారుడు, విద్యావంతుడు, వెనుకబడిన దూదేకుల సామాజిక వర్గం నికి చెందిన మొహమ్మద్ అంకూస్ కి ఈ సారి అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ కనుమల్ల విజయాగణపతి, ఎంమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, తెరాస నియోజకవర్గం ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘ నాయకులు హజిమియా, బందే అలీ, రోషన్ అలీ, షహీద్ పాషా, ఖజామియా, రఫీ, హుస్సేన్ (బిఎస్ఎన్ఎల్ ) అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర సందర్భంగా షాద్ నగర్ పాదయాత్రలో పాల్గొన్న జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు (జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాశ్ యాదవ్, లింఘాల ఘనపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్, రాజు



జనగామ మండలం యశ్వంతపురం లో గ్రామ అధ్యక్షులు దాసరి కృష్ణ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 39వ వర్ధంతి. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట కృష్ణ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాల్గొన్న జనగామ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూదల రాజు, వార్డు బాల్నే నరేష్, గద్దం ఎల్లేష్, కట్ట స్వామి, పసల ఎల్లయ్య, ఎండి సర్వర్, బానే మల్లేష్, విట్టల్ సింగ్ మారబోయిన కొమురయ్య.

# శివాలయాల్లో వెలిగిన ఆకాశ దీపాలు

● మహిళల ప్రత్యేక పూజలు



**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఎంతో విశిష్టత కలిగిన కార్తీక మాసం మొదటి సోమవారం పురస్కరించకుని వివిధ ఆలయాల్లో పరమశివుడికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి దేవాలయంలో ఉదయం మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని శివుడికి అత్యధిక భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తులసి చెట్టుకు ప్రదర్శనలు చేశారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శివనామస్మరణలతో మారుమోగాయి. ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను స్వామివారికి హారతి కర్పూరం వెలిగించి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు, కూరెల్లి రాధ, కూరెల్లి వాణి, కూరెల్లి ఉష, పల్ల స్వప్న, మంజుల, వర్షిత మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉస్మానియా కాలేజీ ప్రిన్సిపల్ జన్మదిన వేడుకలు



**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి జన్మదిన వేడుకలను కళాశాల వైద్య విద్యార్థులు కళాశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ప్రిన్సిపల్ శశికళ రెడ్డి తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆమె చేసిన కృషి వలన కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు లభించిందని ఎందరో విద్యార్థులు సివిల్ సర్వీసెస్ కూడా ఎంపికయ్యారని అన్నారు. కళాశాలను హరితహారం గా కూడా తీర్చిదిద్దిన ఘనత ఆమెది అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం ఆమెను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయ, డాక్టర్ కిరణ్మయి, ప్రొఫెసర్లు భవాని, అనిత, సుజాత, పద్మావతి, జ్యోతిర్మయి, అసిస్టెంట్ ప్రొఫెసర్ నివేదిత కళాశాల ఏడి అశోక్, ఎం పిహెచ్ ఈవో వేణుగోపాల్ గౌడ్. కళాశాల సిబ్బంది జగన్, బ్రహ్మ, క్రాంతి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులు అంకితభావంతో పనిచేయాలి

**నూతన ఎస్పీ ని కలిసిన ట్రాన్స్కో ఉద్యోగస్తులు**



**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి సంస్థ అభివృద్ధి కోసం పాటుపడాలని జనగామ జిల్లా ట్రాన్స్కో ఎస్ఈ వేణు మాధవ్ కోరారు. సోమవారం జనగామ లో బాధ్యతలు చేపట్టారు. ట్రాన్స్కో ఉద్యోగులు ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు నీలం ఐలేష్, ప్రధాన కార్యదర్శి శెట్టిపల్లి నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బాలు మహేందర్, శ్రీనివాస్, సునీల్, లక్ష్మయ్య, యూనియన్ జిల్లా పరిధిలో తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ సేవలందించిన వైద్యుల రుణం తీర్చుకోలేనిది

● బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు
● గాంధీ వైద్య సిబ్బందికి సన్మానం

**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ప్రాణాంతకమైన కోవిడ్ మహమ్మారి ప్రబలిన ఆపద కాలంలో తమ ప్రాణాలను



పణంగా పెట్టి వేలాది మంది కోవిడ్ పేషంట్లను కాపాడి వారికి మరోజన్మ ప్రసాదించిన వైద్యుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం గాంధీ మెడికల్ కాలేజీ వివేకానంద ఆడిటోరియంలో వెస్ట్ మారెడ్ పల్లి బ్రహ్మకుమారీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కోవిడ్ వారియర్స్ సన్మానసభలో పలువురు ప్రసంగించారు. ఈసందర్భంగా గాంధీ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ లకు చెందిన అన్ని డిపార్ట్ మెంట్ లకు చెందిన వైద్యులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ ను బ్రహ్మకుమారీస్ నిర్వహకులు శాలువాతో సత్కరించి, సర్టిఫికెట్లను బహుకరించారు. కార్యక్రమంలో గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు, డిప్యూటి డా.శోభన్ బాబు, టీజీజీడీఏ ప్రెసిడెంట్, మైక్రోబయాలజీ హెచ్.ఓ.డీ ప్రొఫెసర్ ఎస్.రాజేశ్వర్ రావు, బ్రహ్మకుమారీస్ శాఖ ఇంచార్జీ బీకే.మంజు, ప్రతినిధులు బికే.సరోజిని, మమత, సునీత, కుమారీ, రంజని, అనిత, డా.భనారాసి లాల్ షా, డా.కస్తూరి, డా.గండయ్య, ఆయా డిపార్ట్ మెంట్ల హెచ్ఓడీలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ
### జిల్లా అధ్యక్షులుగా ఎన్. మహేందర్ రెడ్డి

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా సమావేశములో నూతన కమిటి ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్. మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్ది హరిబాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ, బచ్చన్నపేట, రఘునాథ్ పల్లి, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి, లింగాలఘనపురం బాధ్యులు



మహబూబ్ రెడ్డి, శంకరయ్య, సోమయ్య, విజయ కుమార్ రెడ్డి వెంకటయ్య, వీరయ్య,పూర్వ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, రామన్న, కార్యదర్శి బిక్షపతి, రాష్ట్ర బాధ్యులు యాదవ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల నిర్వహకులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఆనందం వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శి పెద్ది హరిబాబు మాట్లాడుతూ జనగామ జిల్లా పెన్షనర్ల సమస్య సాధనకై , సంఘ అభివృద్ధికై కృషి చేస్తానని వాగ్దానం చేశారు.

## నిరుపేదలకు, అభాగ్యులకు ఆసరాగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** నేతి అరుణ శ్రీనివాస్ మనవడైన నందన్ శౌర్య పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలో అభాగ్యులను గుర్తిస్తూ పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్



దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా చలికాలంలో అభాగ్యులని గుర్తిస్తూ దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. పుట్టినరోజు హంగు ఆర్భాటాలు లేకుండా నిరుపేదల గురించి ఆలోచన చేసిన నేతి కార్తీక్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షులు జోగు భాస్కర్, కర్రె శేఖర్ రంజిత్, అంబాల శివ, గుజ్జుల రంజిత్, నలిన్ కేమిడి రాజు, ప్రమోద్ రాజు, నరేంద్ర దిలీప్, మను, నాని పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మండలంలోని తహశీల్దార్, కార్యాలయం యందు "రాష్ట్రీయ ఏక్తా దివస్" ను



పురస్కరించుకుని తహశీల్దార్ కె. మహేశ్వర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పద్మ, గంగాధర్, గిర్దావార్, అనురాధ, సీనియర్ సహాయకులు, శంసుద్దీన్ జూనియర్ సహాయకులు, ప్రవీణ్, టైపిస్టు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాటిస్టికల్ ఆఫీసర్ జూపల్లి మృతికి సంతాపం


**సికింద్రాబాద్ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** ఉస్మానియా వైద్య కళాశాలలో స్టాటిస్టికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ అకాల మృతి చెందిన జూపల్లి రాజేందర్ కు పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



సోమవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ శశికళ రెడ్డి మాట్లాడుతూ ... తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన జూపల్లి రాజేందర్ మృతి వైద్య ఆరోగ్య శాఖకు తీరని లోటు అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఉద్యోగుల సమస్యలపై జూపల్లి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు కంచె భవాని, కిరణ్మయి, అనిత, జ్యోతిలక్ష్మి, పద్మావతి, ఎంపీహెచ్ ఇ ఒ వేణుగోపాల్ గౌడ్, ఎస్.ఓ. సుధ, శారద, మోహనరావు, బాబురావు, గిరి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ 38వ వర్ధంతి

**రఘునాథపల్లి అక్టోబర్ 31 (ప్రజామంటలు):** మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా రఘునాథపల్లి మండల



కేంద్రంలోని స్థానిక ఇందిరాగాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కడారి చిన్న నాగేష్, శాఖ అధ్యక్షులు కడారి రవి, మారపాక కుమార్, కడారి మహేందర్, వెంకట నర్సు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరకాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జనగామ అక్టోబర్ 31 (ప్రజామంటలు):** సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్



సిహెచ్. శివలింగయ్య నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ.... ప్రజావాణి ద్వారా వచ్చిన ధరకాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిశీలించి ప్రజలకు వెంటనే సేవలు అందించాలన్నారు. ఈ సోమవారం ప్రజా వాణి కార్యక్రమంలో (44) ధరకాస్తులు వచ్చాయని కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డిఓ మధుమోహన్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బహుభాషాచిత్రంగా పేజెస్

అమెరికాలో స్థిరపడ్డ తెలుగు ఫిల్మ్ మేకర్ రామ్ అల్లాడి చిసెల్డ్, రాస్ మెటానోయా లాంటి చిత్రాలతో పలు ఇంటర్నేషనల్ అవార్డ్స్ అందుకున్నారు. ఆయన ప్రస్తుతం 'పేజెస్' అనే ఫిమేల్ ఓరియెంటెడ్ ఫ్యామిలీ డ్రామాను రూపొందిస్తున్నారు. కల్పనా తివారి లీడ్ రోల్‌లో నటిస్తోంది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ మూవీ టీజర్, ఆసక్తికరంగా ఉండటంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'సామాజిక స్వేచ్ఛకు, వ్యక్తిగత స్వేచ్ఛకు మధ్య ఉన్న వ్యత్యాసమే ఇందులో ప్రధానాంశం. స్వాతంత్ర్యానంతర పరిణామాల వల్ల ప్రభావితమైన ఓ రాజకీయ కుటుంబ నేపథ్యంలో సాగే కథ ఇది. పాకిస్తాన్ సరిహద్దుతో పాటు తెలంగాణ ప్రాంతాలతో ముడిపడిన కథ.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com